మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి

గురువారం 3 అక్టోబరు 2024 పేజీలు 8

# శిక్షకాలంలో సంస్కారం నేర్చుకోవాలి

## - జిల్లా జడ్జి పాపిరెడ్డి



**పాలమూరు మేజర్ న్యూస్ :** ఖైదీలు శిక్షకాలంలోనే సంస్కారము, నైపుణ్యము పెంపొందించుకొని జైలు విడిచి వెళ్లిన తర్వాత మంచి ఆలోచనలతో కుటుంబ సభ్యులతో ఆనందంగా జీవితం గడపాలని డిస్ట్రిక్ట్ ప్రిన్సిపల్ అండ్ సెషన్స్ జడ్జి బి. పాపి రెడ్డి కోరారు. బుధవారం గాంధీ జయంతి, ఖైదీల సంక్షేమ దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్ర కారాగారంలో గాంధీ విగ్రహానికి, చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఖైదీలు పరివర్తన చెంది మంచివైపు అడుగులు వేయాలన్నారు. మనిషి పుట్టుకతోనే నేరస్థులు కారని, ఎలాంటి నేరాలు చేయరని, చుట్టూ పరిస్థితుల ప్రభావం,క్షణికా వేశం తో చెడు వైపు పయనించి నేరస్థులుగా మారిపోతారని అన్నారు. జాతిపిత మహాత్మా గాంధీ అహింసతోనే ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందారన్నారు. బ్రిటిష్ కాలంలో కారాగారాలు చాలా దారుణంగా ఉన్నాయన్నారు. గాంధీ స్వాతంత్ర్య పోరాటంలో ఎన్నో సార్లు జైలు కు వెళ్లారని, జైలులో ఉన్న దీన పరిస్థితులు గమనించి ఖైదీలను మనిషిగా చూడాలని, ఖైదీలకు సౌకర్యాలు కల్పించాలని కోరారని అన్నారు. గాంధీ జయంతి అక్టోబర్ 2న ఖైదీల సంక్షేమ దినంగా జరుపుకుంటున్నట్లు ఆయన తెలిపారు నేడు ఖైదీలకు స్వేచ్ఛాయుత వాతావరణంలో అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. అంతేకాక జైల్లో ఖైదీలకు పునరావాసం తో పాటు శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్నందున వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. మనిషికి ఉండేది ఒకటే జీవితం అని మళ్ళీ మళ్ళీ నేరాలు చేసే నేరస్థులు సత్ప్రవర్తన తో జైలు జీవితం తర్వాత కుటుంబంతో జీవించాలని సూచించారు. కలెక్టర్ విజయేందిర బోయి మాట్లాడుతూ స్వాతంత్ర్య పోరాటం లో ఎందరో నాయకులు జైలు కు వెళ్లారని తెలిపారు. గాంధీ సిద్ధాంతాలు సత్యం, అహింసా జీవితం లో ప్రతి ఒక్కరూ పాటించాలని అన్నారు. ఖైదీలు జైలులో ఉన్నప్పుడు అది శిక్షగా కాకుండా తమలోని ఆలోచనలకు పదును పెట్టి భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలన్నారు. ఇక్కడ చదువుకోవడం లేదా నచ్చిన పని చేయడానికి అవసరమైన కొత్త నైపుణ్యాలు నేర్చుకోవాలని అన్నారు. మీరు ఖైదీలుగా విడుదలై ఏదైనా రంగంలో రాణించడానికి ఎన్నో ఉపాధి అవకాశాలు ఉన్నాయని,మంచి జీవితం గడపటానికి జైలు జీవితం లో నేర్చుకున్న నైపుణ్యాలు, శిక్షణ ఉపయోగించుకోవాలని అన్నారు. ఎస్పీ డీ.జానకి మాట్లాడుతూ ఖైదీలు క్రమ శిక్షణ అలవర్చు కోవాలని అన్నారు. జైలులో క్షణిక ఆవేశంతో చేసిన నేరాల కారణంగా శిక్ష అనుభవిస్తున్నారని,కొంత మంది మళ్ళీమళ్ళీ దొంగ తనాలు, దోపిడీలు చేస్తున్నారని అన్నారు జైలు జీవితం దిద్దుబాటుకు, మార్పుకు కారణం కావాలన్నారు. అనంతరం అటల పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అంద చేశారు. అనంతరం పాఠశాలల విద్యార్థినీ, విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మోహన్ రావు,అడిషనల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి కళ్యాణ్ చక్రవర్తి,జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి డి. ఇందిర, జైలు సూపరిండెంట్, ఏ.వెంకటేశం పాల్గొన్నారు.

# గాంధీజీ మార్గమే నేటికి ఆదర్శం

## - జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్
## - మహాత్ముడి ఆశయ సాధనకు కృషి చేద్దాం : ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి



**నాగర్‌కర్నూల్, మేజర్ న్యూస్:** గాంధీజీ సత్యం, అహింస మార్గమే నేటికి ఆదర్శం, జాతిపిత మహాత్మాగాంధీ మార్గం, ఆయన జీవితం అందరికీ ఆదర్శనీయమని నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ళ రాజేష్ రెడ్డిలు అన్నారు. బుధవారం అక్టోబర్ 2 గాంధీ జయంతి సందర్భంగా నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని మున్సిపల్ పార్క్ వద్ద ఉన్న మహాత్మా గాంధీజీ విగ్రహానికి కలెక్టర్, ఎమ్మెల్యే పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం తీసుకురావడంలో గాంధీ పాత్ర మరువలేనిదన్నారు. గాంధీజీ సత్యం,అహింస మార్గమే నేటికి ఆదర్శం,అహింసను ఆయుధంగా చేసుకుని ఎన్నో ఉద్యమాల ద్వారా దేశ ప్రజలను స్వాతంత్ర్యం కోసం ముందుకు నడిపిన మహనీయుడని కొనియాడారు. ప్రతి ఒక్కరికి గాంధీజీ కలలు కన్న ఆశయ సాధనకు కృషి చేయాలని కలెక్టర్ ఈ సందర్భంగా కోరారు. నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి మాట్లాడుతూ జాతిపిత మహాత్మాగాంధీ మార్గం అనుసరణీయమని, ఆయన జీవితం అందరికీ ఆదర్శనీయమని ఎమ్మెల్యే కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ మున్సిపల్ చైర్మన్ కల్పనా, నాగర్ కర్నూల్ మున్సిపల్ కమిషనర్ నరేష్ బాబు, మున్సిపల్ వార్డ్ కౌన్సిలర్లు బాబురావు, సునీందర్, నిజాముద్దీన్, పద్మ, ప్రముఖులు భూదానం సుబ్బారావు పాత్రికేయులు కందికొండ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# జోగులాంబదేవి బ్రహ్మోత్సవాలకు సర్వం సిద్ధం

## - తొమ్మిది రోజులపాటు రంగరంగ వైభవంగా అమ్మవారి వేడుకలు
## - పుష్కర ఘాటు నందు భక్తులకు స్నానాల ప్రత్యేక ఏర్పాట్లు
## - చివరి రోజు హంస వాహన సేవ



**అలంపూర్ మేజర్‌న్యూస్:** అష్టాదశ శక్తి పీటమైన ఐదవ శక్తిపీఠం శ్రీ జోగులాంబ దేవి బాల బ్రహ్మేశ్వర స్వామి వాళ్ల అమ్మవారు నవరాత్రి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా ఆలయ అధికారులు ఏర్పాటు చేశారు. ప్రతి సంవత్సరం జోగులాంబ దేవి అమ్మవారి తొమ్మిది రోజులపాటు భక్తులకు వివిధ రూపాలలో దర్శనమిస్తుంది. అమ్మవారిని దర్శించు కోవడానికి తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్, కర్ణాటక,రాష్ట్రాల నుండి వేలాది మంది భక్తులు ప్రతి సంవత్సరం వస్తుంటారు. భక్తుల సౌకర్యార్థం కోసం ఆలయ అధికారులు, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు భక్తులకు ఆలయాల పరిసర ప్రాంతాలలో అన్ని సదుపాయాలను ఏర్పాటు చేశారు. జోగులాంబ దేవి అమ్మవారి ఆలయం నందు బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయంలో చలువ పందిలను భక్తులకు ఇబ్బందులు కలవకుండా సేద తీర్చుకోవడానికి ప్రత్యేకంగా ఏర్పాటు చేయడం జరిగింది. అలాగే ఆలయ పరిసర ప్రాంతాలలో క్యూ లైన్ లో భక్తులు బాల బ్రహ్మేశ్వర స్వామి, జోగులాంబ దేవిని, దర్శించుకోవడానికి ప్రత్యేకంగా ఏర్పాట్లు చేయడం జరిగింది. భక్తులు ప్రత్యేక లైన్లో దర్శనం చేసుకోవడానికి వెళ్లే మార్గంలో తాగునీటి కేంద్రాలను ఆలయ అధికారులు ఏర్పాటు చేశారు. జోగులాంబ దేవి సమీపంలో ఉన్న నవబ్రహ్మ ఆలయాల ప్రదేశాలలో కూడా భక్తులు సేద తీసుకోవడానికి ఏర్పాట్లను చేశారు. తుంగభద్ర నది పుష్కర ఘాటు నుండి ఆలయాలకు వచ్చే భక్తులకు స్నానం ఆచరించడానికి ప్రత్యేకంగా ఏర్పాటులను ఆలయ అధికారులు సిద్ధం చేశారు. తొమ్మిది రోజుల పాటు వివిధ రూపాలలో అమ్మవారు భక్తులకు దర్శనమి చ్చి చివరి రోజు తుంగభద్రా నదిలో వేలాదిమంది సమక్షంలో ఆలయ అర్చకులు ముందుగా నదికి హారతులను ఇస్తారు . అనంతరం జోగులాంబ దేవి బాల బ్రహ్మేశ్వర స్వామి వార్లను హంస సేవ వాహనంలో ఆలయ అర్చకుల వేదమంత్రాలతో ప్రత్యేకంగా ఊరేగిస్తారు.



# మక్తల్‌లో రక్తనిల్వ కేంద్రం ప్రారంభం

## - ఆస్పత్రి సిబ్బంది సమయపాలన పాటించాలి
## - 15 రోజుల్లో 150 పడకల ఆస్పత్రి పనులు ప్రారంభిస్తాం
## - మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి



**మక్తల్ మేజర్ న్యూస్ :** పట్టణంలో సరైన సమయంలో రక్త నిల్వలు లేక ప్రజలు చాలా ఇబ్బందులు పడేవారని, వారి ఇబ్బందులు తీర్చడం కోసం తాజాగా మక్తల్ ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో 60 యూనిట్లతో రక్త నిల్వ కేంద్రంను ప్రారంభించుకున్నామని మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. బుధవారం ఆస్పత్రి ఆవరణలో గాంధీ జయంతి సందర్భంగా గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం బ్లడ్ బ్యాంకు ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రూ.36కోట్లతో 15 రోజుల్లో 150 పడకల ఆసుపత్రి పనులను ప్రారంభిస్తామని అన్నారు. ప్రస్తుతం మక్తల్ ఆసుపత్రిలో వైద్యులు, నర్సుల సిబ్బందిని పెంచామని అయితే అందుకు తగినట్లు సేవలను ప్రజలకు అందించాలని సూచించారు. ఆస్పత్రి సిబ్బంది సమయపాలన పాటించాలని రాబోయే రోజుల్లో మక్తల్ ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని రకాల వైద్య సేవలను అందుబాటులోకి తీసుకొచ్చేందుకు కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ సౌభాగ్యలక్ష్మి జిల్లా సూపరింటెండెంట్, మల్లికార్జున్, మక్తల్ సూపరింటెండెంట్ వినూత, కాంగ్రెస్ పార్టీ నాయకులు బాలకృష్ణారెడ్డి, లక్ష్మారెడ్డి, కట్టా సురేష్ గుప్తా ,గణేష్ కుమార్, బోయ రవికుమార్, కోళ్ల వెంకటేష్, వైద్య సిబ్బంది యాదగిరి, ఇతర నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## మెడికల్ లో మెరిసిన విద్యార్థినీలు




**చారకొండ మేజర్‌న్యూస్:** మండలం లోని చారకొండ, సిర్సనగండ్ల గ్రామాలకు చెందిన ఇద్దరు విద్యార్థినీలకు నీట్ ప్రవేశ పరీక్షలో ఉత్తీర్ణత సాధించారు. చారకొండ గ్రామానికి చెందిన వీరబొమ్మ రాధ, వీరబొమ్మ శ్రీధర్ దంపతుల కుమార్తె వీరబొమ్మ తన్మయిశ్రీ ఇటీవల వెలబడిన నీట్ ప్రవేశ పరీక్ష ఫలితాల్లో 545 మార్కులు సాధించి ఆల్ ఇండియా స్థాయిలో 1,43,323 ర్యాంకు, రాష్ట్రస్థాయిలో 2,218 ర్యాంకు సాధించి జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రభుత్వ మెడికల్ కాలేజీలో ఎంబీబీఎస్ సీటు సాధించి ప్రతిభ చాటుకుంది. అదేవిధంగా సిర్సనగండ్ల గ్రామానికి చెందిన యాతం శారద, యాతం శ్రీనివాసులు దంపతుల కుమార్తె యాతం ప్రవళిక నీట్ ఫలితాల్లో 592 మార్కులు సాధించి ఆల్ ఇండియా స్థాయిలో 86,171 ర్యాంకు, రాష్ట్రస్థాయిలో 10,74 ర్యాంకు సాధించి నల్గొండ జిల్లా ప్రభుత్వ మెడికల్ కాలేజీలో ఎంబీబీఎస్ సీటు సాధించి ప్రతిభ చాటుకుంది. దీంతో వీరబొమ్మ తన్మయి శ్రీ, యాతం ప్రవళికలను వారి తల్లిదండ్రులు, స్నేహితులు, బంధువులు, గ్రామస్తులు అభినందించారు

## గ్రామపంచాయతీ కార్మికులకు ఘన సన్మానం



**రాజాపూర్, మేజర్‌న్యూస్:** రాజాపూర్‌మండలంలోని కల్లేపల్లి గ్రామపంచాయతీకి చెందిన గ్రామపంచాయతీ కార్మికులను బుధవారం ఆ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు భరత్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా భరత కుమార్ రెడ్డి మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికుల చేస్తున్న పనిని గుర్తించాలని.. గ్రామాలు సస్యశ్యామలంగా పరిశుభ్రంగా ఉండాలంటే పంచాయతీ కార్మికుల పాత్ర కీలకమన్నారు. కల్లేపల్లి గ్రామాన్ని పరిశుభ్రంగా తీర్చిదిద్దుతున్న గ్రామపంచాయతీ కార్మికులను, అంగన్వాడి, ఆశా కార్యకర్తలను శాలువాలతో ఘనంగా సన్మానించినట్టు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు భరత్ కుమార్ రెడ్డితో పాటు వెంకట్ రెడ్డి, గ్రామ పెద్దలు తదితరులు ఉన్నారు.

## డీఎస్సీలో 4వ ర్యాంకు వచ్చిన విద్యార్థికి ఘన సన్మానం



**కోయిలకొండ మెజర్ న్యూస్ :** మండలంలోని అంకిళ్ల గ్రామానికి చెందిన కావలి వెంకట్ రాములు ను గ్రామస్తులు బుధవారం సన్మాన కార్యక్రమం చేపట్టారు. డీఎస్సీ ఫలితాలలో భాగంగా జిల్లాస్థాయి నాలుగవ ర్యాంక్స్ సాధించిన అంకిల్ల కావాలి వెంకట రాములు గ్రామస్తులు పూలమాలలు, శాలువలతోసన్మానం చేశారు. అనంతరం గ్రామస్తులు అభినందించారు. గ్రామస్తు లు సంపత్ కుమార్. క తాల్. వెంకట్ రెడ్డి. నర్సింలు. శ్రీకాంత్. రాజన్న. పాల్గొన్నారు.

## చిన్నారి లాస్య వైద్యం కోసం ఎల్‌వోసి అందజేసిన ప్రణాళిక సంఘం ఉప అధ్యక్షులు చిన్నారెడ్డి



**గోపాలపేట మేజర్‌న్యూస్:** గోపాలపేట మండలం తాడిపత్రి గ్రామానికి చెందిన నాగపురి లాస్య వైద్య ఖర్చులకు తండ్రి నాగపూర్ శేఖర్ కు రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ జి చిన్నారెడ్డి హైదరాబాదులోని మహాత్మా జ్యోతిరావు పూలే ప్రజా భవన్ లో ఎల్ఓసిని అందజేశారు లాస్యకు ఎనిమిది సంవత్సరాలు ఉన్నప్పటికీ ఎత్తు పెరగకపోవడం సమస్య ఉంటే కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గుండ్రాతి గణేష్ గౌడ్ ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి దృష్టికి తీసుకురావడంతో ఆయన స్పందించి లాస్యకు మెరుగైన వైద్యం కోసం గ్రోత్ హార్మోన్ ఇంజక్షన్ ఇవ్వడానికి 75 వేల రూపాయల ఎల్ఓసిని అందజేశారు ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్ జనార్ధన్ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సోషల్ మీడియా కోఆర్డినేటర్ కావలి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు

# గాంధీ ఆశయాలను, ఆదర్శాలను స్ఫూర్తిగా తీసుకోవాలి

### - కలెక్టర్ విజయేందిర బోయి



**మహబూబ్నగర్ మేజర్ న్యూస్ :** సత్యం,అహింస సిద్ధాంతాలను అనుసరిస్తూ దేశానికి స్వాతంత్ర్యం తీసుకు వచ్చిన జాతి పిత మహాత్మాగాంధీ ఆశయాలను, ఆదర్శాలను అందరూ స్ఫూర్తిగా తీసుకోవాలని కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు. బుధవారం మాహాత్మాగాంధీ జయంతి సందర్భంగా కలెక్టరేట్ సమావేశ మందిరం లో గాంధీ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సత్యం, అహింస తన సిద్ధాంతాలుగా,సత్యాగ్రహం ఆయుధంగా బ్రిటిష్ సామ్రాజ్యము ఎదిరించి దేశానికి స్వాతంత్ర్య సముపార్జ చేసిన మహానీయుడు మహాత్మా గాంధీ అని కొనియాడారు. గాంధీ సిద్ధాంతాలు,పోరాటం ప్రపంచ దేశాలను ప్రభావితం చేసినట్లు ఆమె తెలిపారు. గాంధీ స్ఫూర్తితో అభివృద్ధి చెందిన అమెరికాలో హక్కుల పోరాటం చేసిన మార్టిన్ లూథర్,అనేక దేశాల్లో వివక్షతకు వ్యతిరేకంగా చేసిన పోరాటాలు గాంధీ స్ఫూర్తి తో చేసినవేనని ఆమె అన్నారు.మహాత్మ గాంధీ హింస అనుసరణీయం కాదని,అహింస,సత్యం సిద్ధాంతాలు పాటిస్తూ గాంధీ ప్రేరణ తో సహాయ నిరాకరణ,క్విట్ ఇండియా ఉద్యమం అనేక పోరాటాలతో ఎందరో త్యాగధనుల త్యాగం ఫలితమే ఈ రోజు మనం స్వాతంత్ర్యం అనుభవిస్తున్నట్లు తెలిపారు.గాంధీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం తో ప్రభుత్వం గ్రామాలే పట్టు కొమ్మలుగా గ్రామ అభివృద్ధికి అనేక కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు.పరిశుభ్రత వుంటేనే గ్రామాలు ఆరోగ్యంగా వుంటాయని,గాంధీ కలలు కన్న సిద్ధాంతాలు ఆచరణకు ప్రతి ఒక్కరూ కంకణ బద్దులు కావాలని ఆమె అన్నారు వారు చూపిన మార్గములో ప్రయాణించి దేశాన్ని అభివృద్ధి పథంలో తీసుకువెళ్లాలని అన్నారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ మాట్లాడుతూ గాంధీ సిద్ధాంతాలు,ఆదర్శాలు స్వచ్ఛత, పరిశుభ్రత,స్థానిక స్వపరిపాలన గుర్తు చేస్తూ ప్రభుత్వం గాంధీ స్ఫూర్తితో అనేక కార్యక్రమాలు అమలు చేస్తూ అభివృద్ధి పథంలో పయనిస్తున్న ట్లు తెలిపారు.అంకిత భావం,పట్టుదల,వ్యక్తి గత స్వార్థం లేకుండా ప్రతి ఒక్కరూ దేశ అభివృద్ధికి పాటు పడాలని అన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మోహన్ రావు, డి.ఆర్.డి. ఓనర్సింహులు, డి.పి.ఓ పార్థ సారథి, డి.పి.ఆర్.ఓ శ్రీనివాస్, చేనేత, జౌళి శాఖ ఏ.డి.బాలు, ఎల్.డి.యం భాస్కర్,కలెక్టరేట్ ఏ. ఓ.శంకర్,కలెక్టరేట్ ఉద్యోగులు,సిబ్బంది పాల్గొన్నారు .

# ఉద్యోగ ఉపాధి అవకాశాలకోసం పోరాడాలి

### - సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కురుమూర్తి




**పాలమూరు మేజర్‌న్యూస్ :** ఉద్యోగ ఉపాధ్యాయ అవకాశాలకోసం పోరాటం చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.కురుమూర్తి అన్నారు. మంగళవారం సిఐటియు జిల్లా కార్యాలయంలో జరిగిన అఖిల భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ జిల్లా 5వ మహాసభల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. నిరుద్యోగులను చైతన్యం చేసి ప్రతి ఒక్కరికి ప్రతి ఒక్కరికి ఉపాధి కల్పించాలనే నినాదంతో డివైఎఫ్ఐ పోరాడుతుందన్నారు.దేశ సమైక్యత, సమగ్రత కోసం, ప్రజాస్వామ్య హక్కుల కోసం అనేక పోరాటాలు ఘనత డివైఎఫ్ఐకి ఉందన్నారు.మా దేహం ముక్కలైన ఈ దేశాన్ని ముక్కలు కానివ్వమని నినాదంతో సంఘం పుట్టిందన్నారు.ఖలిస్తాన్ ఉద్యమం,పంజాబ్ విచ్ఛిన్నం, జమ్మూకాశ్మీర్లో ఉగ్రవాదానికి వ్యతిరేకంగా డివైఎఫ్ఐ అనేక త్యాగాలు చేసిందని తెలిపారు. నాటి పోరాట స్ఫూర్తితో ప్రతి ఒక్కరికి ఉద్యోగం,ఉపాధి, పని హక్కుకై ఉధృత పోరాటాలు చేయాలని కోరారు. నేటి కేంద్ర బిజెపి ప్రభుత్వం యువత ఉపాధి కల్పించకుండా, ప్రభుత్వ రంగాలను ప్రైవేటీకరిస్తుందన్నారు. ఫలితంగా ఉపాధి అవకాశాలు లేక యువత రోడ్డున పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను యువత చైతన్యంతో ఎదిరించాలన్నారు. అనంతరం డివైఎఫ్ఐ జిల్లా కన్వీనర్ గా భాను ప్రసాద్, కో కన్వీనర్లుగా ఆనందు, నరేష్, శ్రీను నాయక్, విజయ్, సురేష్, సంతోష్, భగవంతు, రాజు ఎన్నికయ్యారు. కమిటీ సభ్యులుగా పదిమందిని ఎన్నుకున్నారు.

# లబ్ధిదారులకు మహాలక్ష్మి పథకం సిలిండర్ల ధ్రువపత్రాలు పంపిణీ



**కోయిలకొండ మేజర్‌న్యూస్:** మండలంలో ఉన్న తిరుమలో నిపల్లి గ్రామపంచాయతీ లోని మా హా లక్ష్మి పథకం ద్వారా ప్రభుత్వం నుంచి వచ్చిన సిలిండర్ల ప్రొసీడింగ్లను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు( మాజీ ఉప సర్పంచ్ )సురేందర్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తుందని ఆయన తెలియజేశారు. గ్రామంలో ఉన్న ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుబాటులో ఉంటాయని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ స్రవంతి, మాజీ సర్పంచ్ వెంకటయ్య, ప్రతాప్ రెడ్డి, రవీందర్ రెడ్డి, రాజేశ్వర్ రెడ్డి ,చెన్నప్ప తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరి సహకారంతో మరికల్‌ను సస్యశ్యామలంగా మార్చుకుందాం

### - కార్యదర్శి శ్యామ్ సుందర్ రెడ్డి



**మరికల్ మేజర్ న్యూస్:** మరికల్ మండల కేంద్రంలో గల గ్రామపంచాయతీ స్థలాలలో కొందరు నాయకులు అక్రమంగా నిర్మాణాలు చేసుకున్న దుకాణాలకు వెంటనే టెండర్ల ద్వారా కిరాయిలు వసూల్ చేయాలని మరికల్ గ్రామస్తులు, గ్రామ యువకులు గ్రామసభలో అధికారులతో వాగ్వివాదం పెట్టుకున్నారు. బుధవారం మరికల్ మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామ సభను నిర్వహించారు. గ్రామంలో పలు వీధుల్లో వీధిలైట్లు లేక వార్డు ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా పలు వార్డులలో దోమలతో ఇబ్బందులకు గురవుతున్నారని ప్రజలు గ్రామ సభలో అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. ప్రతి గ్రామ సభలో అన్ని శాఖల అధికారులు ఎందుకు రావడం లేదంటూ అఖిలపక్ష నాయకులు అధికారులను ప్రశ్నించారు. గ్రామ సభకు రాని అధికారులకు నోటీసులు ఇవ్వాలంటూ గ్రామ ప్రజలు అధికారులను కోరారు. వారం రోజుల్లోపు మరికల్ లో గ్రామపంచాయతీ స్థలాలలో నిర్మాణం చేసిన దుకాణాలపై టెండర్లు వేయాలన్నారు. లేనియెడల గ్రామపంచాయతీ కార్యాలయం ముందు ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని గ్రామ సభలను కూడా రద్దు చేస్తామని అఖిలపక్ష నాయకులు హెచ్చరించారు. గ్రామ సభలో మరికల్ గ్రామ ప్రత్యేక అధికారి లక్ష్మీనారాయణరెడ్డి, టెక్నికల్ అసిస్టెంట్ బాలరాజు,అంగన్వాడి కార్యకర్తలు ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యేను సన్మానించిన గ్రంథాలయ చైర్మన్



**అలంపూర్ మేజర్ న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా గ్రంథాలయ చైర్మన్ గా నూతనంగా ఎంపిక కాబడిన నీలి శ్రీనివాస్ మరియు ఆలంపూర్ మార్కెట్ యార్డ్ చైర్మన్ దొడ్డప్పలు మాజీ ఎమ్మెల్యే చతిస్గడ్ ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్ ను శాలువతో ఘనంగా సన్మానించారు. అలాగే నూతనంగా గ్రంధాలయ చైర్మన్ గా ఎంపికైన నీలి శ్రీనివాసులను మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్, శాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే చత్తీస్గడ్ ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్ మాట్లాడుతూ, జోగులాంబ గద్వాల జిల్లాలోని ఉన్న గ్రంథాలయాలు అన్ని పాఠకులకు పేద విద్యార్థులకు ఉపయోగపడే విధంగా కృషి చేయాలని పేద తరగతి విద్యార్థులు చదువుకోవడానికి పుస్తకాలు లేక కొనడానికి డబ్బులు లేక చాలా ఇబ్బందులు పడుతున్నారని నూతనంగా ఎంపికైన జిల్లా గ్రంథాలయ చైర్మన్ శ్రీనివాస్ జిల్లాలోని ఆయా మండల కేంద్రాలలో ఉన్న గ్రంథాలయాలను పరిశీలించి గ్రంథాలయాల విధివిధానాలను తెలుసుకొని విద్యార్థులు పాఠకులు చదువుకునే విధంగా ఉపయోగంలోకి తీసుకురావాలని తెలిపారు. అలాగే పల్లెటూరు గ్రామాలలో కూడా మినీ గ్రంథాలయాలు ఏర్పాటు చేసే విధంగా చొరవ చూపి సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేయాలని అన్నారు. గ్రంథాలయాలలో ఏమైనా సమస్యలు ఉంటే నా దృష్టికి తీసుకురావాలని నూతనంగా ఎంపికైన గ్రంధాల చైర్మన్కు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ కుమార్ మరియు కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## టెలిఫోన్ అడ్వైజర్ కమిటీ సభ్యుడిగా ఇస్మాయిల్ నియమకం



**అలంపూర్ మేజర్ న్యూస్:** బిఎస్ఎన్ఎల్ టెలిఫోన్ అడ్వైజర్ కమిటీ సభ్యుడిగా జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ పట్టణానికి చెందిన ఇస్మాయిల్ ఎంపిక కావడం జరిగింది. మంగళవారం రోజు ప్రభుత్వం జీవో విడుదల చేయడంతో ఇస్మాయిల్ ఎంపిక అధికారికంగా ప్రకటించడం జరిగింది. ఆలంపూర్ మాజీ ఎమ్మెల్యే చతిస్గడ్ రాష్ట్ర కాంగ్రెస్ ఏఐసిసి కార్యదర్శి సంపత్ కుమార్ ఆదేశాల మేరకు టెలిఫోన్ అడ్వైజర్ కమిటీ సభ్యుడిగా ఎంపిక చేయడం జరగడంతో కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు ఇస్మాయిల్ కు మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్కు భినందనలు తెలిపారు. సంపత్ కుమార్ అంటే కార్యకర్తలు కార్యకర్తలు అంటే సంపత్ కుమార్ అన్ని దూరంలో నియోజకవర్గంలోని ప్రతి కాంగ్రెస్ కార్యకర్తకు న్యాయం జరిగే విధంగా సంపత్ కుమార్ కృషి చేస్తారని ప్రత్యేకంగా మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్కు టెలిఫోన్ అడ్వైజర్ కమిటీ సభ్యుడు ఇస్మాయిల్ అభినందనలు తెలిపారు.

## బీచుపల్లిలో అమావాస్య పూజలు

**ఎర్రవల్లి మేజర్న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా ఎర్రవల్లి మండలంలోని పవిత్ర పుణ్యక్షేత్రమైన బీచుపల్లి ఆంజనేయ స్వామి మరియు కోదండ రామస్వామి ఆలయాల్లో మంగళవారం అమావాస్య మరియు నవరాత్రి మాస కావడంతో చుట్టుపక్కల ప్రాంతా ప్రజలు తెల్లవారుజాము నుండి అధిక సంఖ్యలో బీచుపల్లికి చేరుకుని పవిత్ర కృష్ణా నదిలో తెల్లవారుజామునే స్నానాలు ఆచరించి స్వామివారికి భక్తులు ప్రత్యేక మొక్కులు తీర్చుకున్నారు అనంతరం ఆలయ కమిటీ వారు భక్తుల కొరకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## ఆలయ నూతన చైర్మన్ కు సన్మానం



**అలంపూర్ మేజర్ న్యూస్:** బాల బ్రహ్మేశ్వర స్వామి అష్టదశ శక్తిపీఠాలలో ఐదవ శక్తిపీఠమైన శ్రీ జోగులాంబ దేవి పాలకమండలి నూతన చైర్మన్గా కొంకల నాగేశ్వరెడ్డిని వడ్డేపల్లి మండలం కొంకల గ్రామానికి చెందిన బంగారు మహేశ్వర్ రెడ్డి మరియు కాంగ్రెస్ కార్యకర్తలు ఆయనను ఘనంగా మంగళవారం రోజు సన్మానించారు. రాష్ట్రంలోనే ఏకైక ఐదవ శక్తిపీఠమైన శ్రీ జోగులాంబ దేవి అమ్మవారి సేవలు చేయడానికి చైర్మన్ గా కొంకల నాగేశ్వరెడ్డిని కమిటీ మెంబర్లుగా ఎంపిక చేయడం ఎంతో సంతోషకరమని అలంపూర్ మాజీ ఎమ్మెల్యే చతిస్గడ్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్ కు వారు ప్రత్యేక అభినందనలు తెలిపారు. పాలకమండలి సభ్యులుగా కే .జయన్న ,ఎం. జగన్ మోహన్ నాయుడు ,డి .నాగ శిరోమణి ,ఎం .చంద్రశేఖర్ రెడ్డి, ప్యాట్ల విశ్వనాథ్ రెడ్డి ,ఆర్ .జగదీశ్వర్ గౌడ్ ,ఏ .వెంకటేశ్వర్లు ,కే .గోపాల్ ,సురేందర్ స్వామి, జె .సరస్వతి ,జి. వెంకటేశ్వర్లు, జి. పులేందర్లను ,ఎంపిక చేయడం అభినందనీయమని సంపత్ కుమార్ కు తెలిపారు.

## గ్రంథాలయ చైర్మన్కు సన్మానం



**వీపనగండ్ల. మేజర్ న్యూస్:** వనపర్తి జిల్లా నూతన గ్రంథాలయ చైర్మన్ గా మంత్రి జూపల్లి కృష్ణరావు అనుచరుడు గోవర్ధన్ సాగర్ ను నియమించడం జరిగింది. బుధవారం నాగర్కర్నూల్ జిల్లా పర్యాటక శాఖ అధికారి కల్వరాల నరసింహా నూతన చైర్మన్ ను శాలువా పూలబోకేతో సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామాలలో గ్రంథాలయాల పనితీరును మెరుగుపరచి ప్రభుత్వ ఉద్యోగాలకు ప్రిపేర్ అయ్యే యువతకు అవసరమైన పుస్తకాలను అందుబాటులో ఉండేలా చూడాలని ఆయన నూతన చైర్మన్ ను కోరారు.

# నేటి నుండి దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం

### - భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి - ఆలయ ట్రస్ట్ చైర్మన్ జూలూరి రమేష్ బాబు





**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి పట్టణంలోని శ్రీ కన్యకా పరమేశ్వరి దేవి దేవాలయంలో నేటి నుండి దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభమవుతాయని ఆలయ ట్రస్ట్ చైర్మన్ జూలూరి రమేష్ బాబు తెలిపారు. నవరాత్రి ఉత్సవాల సందర్భంగా సుందరీ కరంగా ఆలయాన్ని ముస్తాబు చేశారు, అమ్మవారిని దర్శించేందుకు పట్టణ, వివిధ మండలాల గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివస్తారు, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని రమేష్ బాబు పేర్కొన్నారు,



**ఆలయ విశిష్టత...** కల్వకుర్తి పట్టణంలో వెలసిన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి దేవాలయంలో గత 36 సంవత్సరాల నుండి నేటి వరకు త్రికాలములందు ధూప దీప నైవేద్యములతో ఆధ్యాత్మిక కేంద్రంగ నిత్యం వేద పరాణములతో, మంత్రోచ్ఛర్నాలతో మహి మాన్వితముగా పవిత్రతను చేకూర్చి పరిసర ప్రాంతములతో పేరుగాంచిన దేవాలయముగా తీర్చిదిద్దినాము, అమ్మలగన్నాయమ్మ ముగ్గురమ్మల మూలపుటమ్మ ఆదిపరాశక్తి అయిన ఆ దేవదేవుని ప్రతి సంవత్సరం ఆశ్వీజ మాసం నందు పది దినములు పది అవతారములుగా అలంకరించి పూజించి తరించుచున్నాను, ఈ సంవత్సరం నేటి నుండి 13 వరకు అమ్మవారిని శోభాయ మానముగా అలంకరించి ఎంతో వైభవంగా పూజలు నిర్వహిస్తామని రమేష్ బాబు తెలిపారు. మూడోవ తేదీ గురువారం శ్రీ గజలక్ష్మి దేవి అలంకరణ, నాలుగోవ తేదీ శుక్రవారం ధనలక్ష్మి దేవి అలంకరణ, ఐదవ తేదీ శనివారం అన్నపూర్ణ దేవి అలంకరణ, ఆరవ తేదీ ఆదివారం రాజరాజేశ్వరి దేవి అలంకరణ, ఏడవ తేదీ సోమవారం లలితా దేవి అలంకరణ, ఎనిమిదవ తేదీ మంగళవారం బాల త్రిపుర సుందరి దేవి అలంకరణ, తొమ్మిదవ తేదీ బుధవారం సరస్వతి దేవి అలంకరణ, (వడి బియ్యం) పదవ తేదీ గురువారం దుర్గాదేవి అలంకరణ (చండీ హెూమం) 11వ తేదీ శుక్రవారం మహిషాసుర మర్దిని దేవి అలంకరణ, 12వ తేదీ శనివారం వాసవి కన్యకా పరమేశ్వరి దేవి అలంకరణ (వెండి చీర) 13వ తేదీ ఆదివారం ఊరేగింపు, అవ బృద స్నానం, ఉద్యాపన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆలయ ట్రస్ట్ చైర్మన్ జూలూరి రమేష్ బాబు తెలిపారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని కోరారు.

# సుదర్శన్ రావు జీవితం ఆదర్శనీయం : ఎమ్మెల్యే డా.కూచుకుళ్ల రాజేష్ రెడ్డి



**నాగర్ కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** స్వాతంత్ర్య సమర యోధుడు కీర్తిశేషులు పెంటమరాజు సుదర్శన్ రావు జీవితం ఆదర్శనీయమని ఆయన మార్గంలో మనమంతా ప్రయాణం చేసి సమ సమాజ మార్పు కోసం కృషిచేయాలని నాగర్ కర్నూల్ శాసనసభ్యుడు డా.కూచుకుళ్ల రాజేష్ రెడ్డి అన్నారు. బుదవారం నాగర్ కర్నూలు జిల్లా కేంద్రంలోని తిరుమల ఫంక్షన్ హాల్లో నెలపొడుపు సాహిత్య సాంస్కృతిక వేదిక ఆధ్వర్యంలో ప్రముఖ రచయిత పరిశోధకులు హెచ్ రమేష్ బాబు సంపాదకత్వంలో స్వాతంత్ర్య సమరయోధుడు సుదర్శన్ రావు "మన గాంధీ"స్మారక సంచికను ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే డా.రాజేష్ రెడ్డి ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సభకు ప్రముఖ గాంధేయవాది జీవి.సుబ్బారావు సభా అధ్యక్షత వహించారు. ఈసభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ పెంటమరాజు సుదర్శన్ రావు స్వాతంత్ర్య సమరయోధులుగా, జాతీయోన్నత పాఠశాల కార్యదర్శిగా, శ్రీపురం గ్రామ సర్పంచిగా, మార్కెట్ కమిటీ తొలిచైర్మన్ గా,హరిజన సేవా అధ్యక్షులుగా కులనిర్మూలన వాదిగా సామాజిక సంఘసంస్కర్తగా ఆచరించి చేసిన వివిధ సేవలు కార్యక్రమాలు ఆదర్శనీయమని,ఆయన త్యాగాలను స్ఫూర్తి గా తీసుకోవాలనీ ఆయన మార్గంలో మనం ప్రయాణించాలని సాంఘిక దురాచార నిర్మూలనకు పాఠశాల ఏర్పాటు బడుగుబలహీనవర్గాల విద్యాభిఅభివృద్ధి కోసం ఆయన అనుసరించిన మార్గం ఆచరణీయమైనదని ఆయన రాజకీయ జీవితం గొప్పదని ఆయన త్యాగం మరువలేనిదని కొనియాడారు. ఆయన చూపిన మార్గంలో ఆచరించడానికి తాను ప్రయత్నిస్తానని ఆయన చేసిన దాంట్లో ఇరువైఐదు శాతం చేసిన కూడా ప్రజలలో నిలిచిపోతని అన్నారు. అందరికీ ఆదర్శమైన మాజీ మంత్రి పుట్టపాగ మహేంద్రనాథ్ కూడా మా తండ్రి దామోదర్ రెడ్డికి వీరందరూ ఆదర్శనీయులేనని అన్నారు. ఈ స్మృతి సంచికలో ఆయన జ్ఞాపకాలు త్యాగాలు ప్రజాభివృద్ధికై నడిచిన కార్యక్రమాలతో వచ్చిన ఈ పుస్తకం అందరూ చదువాలని కోరారు.ఈ స్మారక సంచికను తెచ్చిన నిర్వాహకులకు కుటుంబ సభ్యులకు అభినందనలు తెలిపారు ఈకార్యక్రమంలో ఆర్యవైశ్య రాష్ట్ర నాయకులు హకీం మురళి,పాలమూరు అధ్యయన వేదక అధ్యక్షుడు రాఘవాచారి, పి.అబ్దుల్లా ఖాన్,వార్డన్ చెన్నయ్య జెట్టిధర్మరాజు,వంకేశ్వరం నిరంజన్,రాంచెందర్ రావు ఐద్వానాయకూరాలు, కందికొండ గీతమ్మ, చింతలపల్లి భాస్కర్ రావు ,శరత్ బాపూజీ, పుస్తక సమీక్షకులు పి.వహీద్ ఖాన్. కుటుంబ సబ్యులు పార్థసారధి గోపికృష్ణ అరుణ, రేణుక,సమన్వయ కర్త వనపట్ల సుబ్బయ్య, కందికొండ మోహన్ ,ఎదిరెపల్లి కాశన్న, మహ్మద్ ఖాజ, జయప్రకాష్ విజయ్ కాంత్ ప్రకాష్ బాపూజీ తదితరులు పాల్గొన్నారు.

# సభ్యత్వ నమోదు పై దృష్టి పెట్టాలి : ఓబీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్న ఈశ్వరప్ప



**గండీడ్ మేజర్ న్యూస్:** భారతీయ జనతా పార్టీ నాయకులు,కార్యకర్తలు సభ్యత్వ నమోదుపై దృష్టి పెట్టి అనుకున్న లక్ష్యం కంటే రెట్టింపుగా సభ్యత్వ నమోదు చేయించాల న్నారు. బుధవారం గండీడ్ మండలంలోని వెన్నచేడ్, లింగాయపల్లి,సాలార్ నగర్, రుసుంపల్లి గ్రామాలలో సభ్యత్వ నమోదు ప్రక్రియను పరిశీలించి మరింత వేగవంతంగా పనిచేసి ఆయా గ్రామాలలో సభ్యత్వ నమోదును చేపట్టాలని కార్యకర్తలకు సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని గెలుపే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాల గురించి ప్రజలకు అర్థమయ్యే విధంగా వివరిస్తూ గ్రామాలలో బిజెపి బలాన్ని పెంచుకోవాలని సూచించారు.గత కొన్ని రోజుల క్రితం సాలార్ నగర్ గ్రామానికి చెందిన బంటు కృష్ణయ్య ప్రమాదవశత్తు కిందపడి కాలుకు గాయమవడంతో ఆయనను పరామర్శించి అండగా ఉంటానని భరోసనిచ్చారు.ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నాయకులు భాను ప్రకాష్,సారా కుమార్,విజయ్ గండీడ్ మండల బిజెపి ఉపాధ్యక్షులు భద్రేశ్వర్,ఓబిసి మోర్చ మండల కో కన్వీనర్ సంగమేశ్వర్, బంటు కృష్ణయ్య,ఆయా గ్రామాల బూత్ అధ్యక్షులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# పెండింగ్లో ఉన్న ఎస్సీ కార్పొరేషన్ రుణాలు వెంటనే విడుదల చేయాలి

### - కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు అంతటి కాశన్న



**నాగర్ కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో వివక్ష వ్యతిరేక పోరాట సంఘం నాగర్ కర్నూల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో (కేవీపీఎస్) 26వ ఆవిర్భావ దినోత్సవన్ని జిల్లా కేంద్రంలో ఎస్సీ కాంప్లెక్స్ దగ్గర జిల్లా నాయకులు బక్క కృష్ణ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు అంతటి కాశన్న మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న ఎస్సీ కార్పొరేషన్ రుణాలు వెంటనే నిధులు విడుదల చేయాలని అన్నారు. 1998 అక్టోబర్ 2న ఆత్మగౌరవం సమానత్వం కుల నిర్మూలన లక్ష్యాల సాధన కోసం అంటరానితనం కుల వివక్ష కు వ్యతిరేకంగా ఒక చారిత్రక వసరంగా కేవీపీస్ ఏర్పడిందన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో కుల వివక్ష అంటరానితనంపై వందలాది గ్రామాల్లో వేలాదిమంది కార్యకర్తలచే సర్వేలు అధ్యయనాలు నిర్వహించి సుమారు 128 రకాల కుల వివక్ష రూపాలను వెలికి తీసిందన్నారు వందల సంఘాల ఐక్యం చేసిందని ఆయన అన్నారు ఎస్సీ ఎస్టీ కమిషన్ ఏర్పాటు కోసం దశలవారీగా పోరాటాలు నిర్వహించి జస్టిస్ పున్నయ్య కమిషన్ సాధించిన ఘన చరిత్ర కెవిపిఎస్ సంఘానికి దక్కిందన్నారు. 2004 నుండి 2013 వరకు సుమారు 10 ఏండ్లు దళిత గిరిజన జనాభా దామాషా ప్రకారం ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు కేటాయించాలని చట్టం చేయాలని కెవిపిఎస్ అనేక సంఘాలు కలుపుకొని పోరాడి 2013లో ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం సాధించింది అన్నారు. నాగర్ కర్నూల్ జిల్లాలో దళితులపైన జరిగిన దాడులు దౌర్జన్యాలకు వ్యతిరేకంగా రజిలేని పోరాటాలు ఉద్యమాలు నిర్వహించి బాధితుల పక్షాన నిలబడిందన్నారు. ఈ కార్యక్రమంలో కేవిపిస్ జిల్లా సీనియర్ నాయకులు అనుమగల సత్యనారాయణ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బంగారయ్య బక్క కృష్ణ సూర్యనారాయణ. ప్రణయ్ యాదగిరి. వెంకట్ రెడ్డి వృత్తిదారుల సంఘం జిల్లా నాయకులు కుట్ర నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ భ్రమరాంబ దేవస్థానానికి అరకిలో వెండి విగ్రహం వితరణ



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** అచ్చంపేట పట్టణానికి చెందిన బుసి రాజగోపాల్ కుమారుడు బూసి నవీన్ కుమార్ ధర్మపత్ని ఉమా బుధవారం శ్రీ భ్రమరాంబ దేవస్థానానికి అరకిలో వెండి అమ్మవారి విగ్రహం వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో భ్రమరాంబ ఆలయ అధ్యక్షుడు పోకల శ్రీధర్ ప్రధాన కార్యదర్శి సతీష్. కోశాధికారి వెంకటేష్, సభ్యులు ఆకుల వెంకటేష్ ఆకుల శ్రీను, బొబ్బిలి శ్రీనివాస్, బల్దూర్ శ్రీను, అంగిరేకుల బిక్షపతి, బాణాల సతీష్, మహిళా సభ్యులు శైలజ, స్వరూప, భ్రమరాంబ ఆలయ ప్రధాన అర్చకుడు ఉదయ శాస్త్రి తదితరులు పాల్గొన్నారు.

## చేనేత వస్త్రాలు కొనుగోలు చేసిన బిజెపి నాయకులు



**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షులు జయప్రకాష్ నడ్డా పిలుపు మేరకు సేవా పక్వాడ కార్యక్రమంలో భాగంగా బుధవారం కల్వకుర్తి పట్టణంలోని బిజెపి నాయకులు చేనేత వస్త్రాలను కొనుగోలు చేశారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దుర్గాప్రసాద్ మాట్లాడుతూ అక్టోబర్ రెండవ తేదీన దేశవ్యాప్తంగా బిజెపి నాయకులు కార్యకర్తలు సేవా పక్వాడ కార్యక్రమంలో భాగస్వాములై జాతిపిత మహాత్మా గాంధీ కి ఘనంగా నివాళులర్పించారు, చేనేత వస్త్రాలను కొనుగోలు చేయాలని పార్టీ ఆదేశించిందని ప్రతి ఒక్కరూ చేనేత వస్త్రాలను కొనుగోలు చేసి చేనేతను ప్రోత్సహించాలని కోరారు. జిల్లా ప్రధాన కార్యదర్శి సూర్య కృష్ణ గౌడ్, బిజెపి పట్టణ అధ్యక్షులు బోడ నరసింహ, రవి గౌడ్, నరెడ్ల శేఖర్ రెడ్డి, ఉన్నారు.

## శిఖం భూములు ఆక్రమించుకున్న వారిపై చర్యలు తీసుకోవాలి



**ఊర్కొండ, మేజర్ న్యూస్:** మండలంలోని ఊర్కొండపేట గ్రామం లో శిఖం భూములు, రోడ్లను ఆక్రమిం చుకున్న వారిపై చర్యలు తీసుకోవాలని గ్రామపంచాయతీ కార్యదర్శి ఇబ్రహీంకు బుధవారం నాయకులు వినతిపత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ గ్రామంలో ఉన్నా రోడ్లను, శిఖం భూములు ఆక్రమించుకొని ఇండ్లు కట్టుకొని రోడ్లు ఇరుకుగా తయారు చేశారని మండిపడ్డారు. అదేవిధంగా శిఖం భూములను ఆక్రమించుకొని ఇల్లు కట్టుకున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వినతిపత్రంలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయం మాజీ చైర్మన్ నర్సిరెడ్డి, నాయకులు సాటు రాజేష్, హనుమంతు తదితరులు ఉన్నారు.

## తుర్క కాశ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా అబుబాకర్ ఎన్నిక



**చిన్నచింతకుంట, మేజర్‌న్యూస్:** తుర్క కాశ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా చిన్నచింతకుంట మండలం లోని సీతారాంపేట గ్రామానికి చెందిన అబుబాకర్ ను, రాష్ట్రగౌరవ సలహాదారులుగా వనపర్తి జిల్లా ఆత్మకూ రు మండలం బాలకృష్ణాపూర్ గ్రామానికి చెందిన చోటే హుస్సేన్ సాబ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లాలోని తుర్క కాశ సంక్షేమం కోసం తన వంతు కృషి చేస్తామని, తుర్క కాశ సంక్షేమానికి ప్రభుత్వం ఫలాలు అందేలా శక్తి వంచన లేకుండా పనిచేస్తామని వారు తెలిపారు. రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎన్నుకున్నందుకు జిల్లా, రాష్ట్ర కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు.

## శ్రీ కురుమూర్తి కొండకు పోటెత్తిన భక్తజనం



**చిన్నచింతకుంట, మేజర్‌న్యూస్:** పల్లె ప్రజల ఆరాధ్య దైవంగా కొలువబడుతూ పేదల తిరుపతిగా పేరుగాంచిన శ్రీ కురుమూర్తి స్వామి కొండకు భక్తులు పోటెత్తారు బుధవారం అమావాస్య కావడంతో జిల్లా నలుమూలల నుంచే కాకుండా పల్లె ప్రాంతాల నుంచి భక్తులు ద్విచక్ర వాహనాలు, ఆటోలు, కాలినడకన స్వామివారి కొండకు భారీగా తరలివచ్చారు. సందర్భంగా పల్లె జనులు శ్రీ కురుమూర్తి స్వామిని దర్శించుకునేందుకు తరలివచ్చారు. జాతర మైదానం తో పాటు ప్రధాన మెట్లపై బారులు తీరి క్యూ లైన్ లలో నిలుచుని స్వామివారిని దర్శించుకున్నారు. భక్తుల గోవింద నామస్మరణతో కురుమతి గిరులు పులకరించాయి.

# మండల కేంద్రంలో రోడ్డు దాటాలంటే వణుకుతున్న ప్రయాణికులు

### - నాలుగు లైన్ల దారి దాటాలంటే నరకమే



**ఎర్రవల్లి మేజర్‌న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా ఎర్రవల్లి మండల కేంద్రంలోని 44వ జాతీయ రహదారి ఎర్రవల్లినడి చౌరస్తాలో అటు ఇటు దాటాడానికి మినిమం బైకర్స్ ఐతే 3 నిముషాలు, కార్లు ఐతే 5 నిముషాలు ఇకపోతే పిల్లలు వృద్ధులు ఐతే ఎవరో ఒకరి సహాయం లేనిదీ దాటనే దాటరు ఇక్కడ కనీస నియంత్రణ బోర్డుసిగ్నల్ ట్రాఫిక్ పోలీస్ ఎవ్వరు కూడా లేరు హైవేలో ఇలాంటి ఏర్పాట్లు చేయరు కానీ దీనికీ అనుసంధానం ఐన ఆర్ అండ్ బి రోడ్డులో ట్రాఫిక్ పోలీస్ వారినీ నియమించిన కాస్తా వెసులుబాటు పాదాచారులు హ్యాపీగా రోడ్డు దాటేస్తారు హైవేలో నిత్యం 100 స్పీడ్ తో వెళ్లే వాహనలే వాటి రూట్లో అవేళ్తుంటాయి కానీ ఇలా ప్రధాన కుడళ్ళ దగ్గర ఆర్ అండ్ బి వాళ్ళైనా సరే ఎన్ హెచ్ 44 సిబ్బంది ఐన సరే ఎవరో ఒకరు ఉండి ట్రాఫిక్'ను నియంత్రణ చేస్తూ పిల్లలు వృద్ధులను దాటించి పంపితే హ్యాపీ గా వారు వారి గమ్యం చేరుతారు ప్రతిసారి ఊపిరి బిగపట్టి రోడ్డు దాటాలంటే మస్త్ ఇబ్బంది కనీసం ప్రాణపాయ స్థితిలో ఉన్న పెషేంట్ అంబులెన్స్ లో కూడా వెళ్లలేని స్థితి ఇక్కడ ప్రధానంగా కనిపిస్తుంది. సెలవు దినాలు అయితే మరి ఎక్కువగా వాహనాలు తిరుగుతా ఉంటాయి పండగలకు ఊరికెళ్లే వాహనాలు ఎక్కువగా ఉంటాయి. పోలీసు వారు స్పీడ్ నియంత్రణకు బోర్డులు ఏర్పాటు చేసిన ఉదయం లేచి చూసేసరికి ఏదో ఒక వాహనం వాటిని గుద్దేశి వెళ్తుంది. దయచేసి పోలీస్ వారు, 44వ జాతీయ రహదారి వారు ఆర్ అండ్ బి డిపార్ట్మెంట్ వారు ఈ సమస్యను పరిస్కారం చెయ్యకపోతే ప్రమాదాలు ఎక్కువై ప్రాణనష్టం జరిగే అవకాశం లేకపోలేదు దయుంచి సమస్యను పరిష్కారం చేయండి అంటూ చుట్టుపక్కల గ్రామాల వారు రోడ్డు దాటే పాదాచారులు మొరపెట్టుకుంటున్నారు

## జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా ఘన నివాళులర్పించిన ఎమ్మెల్యే



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా బుధవారం అచ్చంపేట పట్టణంలోని పాత బజారులో గల జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహానికి ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం స్థానిక మున్సిపాలిటీ కార్యాలయం వద్ద మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. మున్సిపాలిటీ ఆవరణంలో స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా మెడికల్ క్యాంప్ క్యాంప్ నిర్వహించారు. గాంధీ జయంతి సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూశాంతి, అహింసా మార్గంలో పోరాడి దేశ ప్రజలకు స్వాతంత్ర్యాన్ని అందించిన జాతిపిత అయ్యాడని ఆ మహనీయుడికి ఘనంగా నివాళులు అర్పించడం జరిగిందన్నారు. ప్రపంచానికి అహింస, సత్యాగ్రహ సిద్ధాంతాలను అందించిన మహనీయుడు, జాతిపిత మహాత్మా గాంధీ అని దేశానికి ఆయన చేసినటువంటి సేవలు స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొన్న వారి పోరాటపటి మను స్ఫూర్తిగా తీసుకొని అందరూ ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రద్మంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ప్రజాప్రతినిధులు, నాయకులు, మున్సిపాలిటీ సిబ్బంది, అభిమానులు పాల్గొన్నారు.

## మహాత్ముని అడుగుజాడల్లో నడవాలి : ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** మహాత్ముని అడుగుజాడల్లో నడవాలని స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ శివరాం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గాంధీ జయంతి కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై మహాత్ముని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు, అదేవిధంగా వివిధ ప్రభుత్వ కార్యాలయంలో మహాత్ముని జయంతి వేడుకలు నిర్వహించారు, వాసవి క్లబ్ ఆధ్వర్యంలో జూలూరు రమేష్ బాబు మహాత్ముని విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు, కల్వకుర్తి పట్టణంలో వివిధ కాలనీలో ఉన్న మహాత్ముని విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు, స్వాతంత్ర సాధన కోసం మహాత్ముని పోరాటాలను స్మరించుకున్నారు, ఈ కార్యక్రమంలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ మెంబర్ బాలాజీ సింగ్, మున్సిపల్ చైర్మన్ సత్యం, నాయకులు ఆనంద్ కుమార్, ఎజాస్, హనుమ నాయక్, రామ్ రెడ్డి, బాలు నాయక్, శ్రీనివాస్ రెడ్డి, సురేందర్ రెడ్డి, మక్బూల్, మబ్బు రామరాజు, బొమ్మ ఆంజనేయులు, రవీందర్, రేష్మ బేగం, రమ కాంత్ రెడ్డి, వెంకటేష్, సురేష్, ఆస్పత్రి వైద్యులు రాములు నాయక్, యశోద, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## జిల్లా ప్రజలు దేవీ నవరాత్రి ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలి : జిల్లా ఎస్పీ

**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** దుర్గామాత నవరాత్రి ఉత్సవాల సందర్భంగా జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఒక ప్రకటనలో మాట్లాడుతూ జిల్లా ప్రజలకు ప్రజాప్రతినిధులకు, అధికారులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ దేవీ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా దుర్గామాత విగ్రహాలను నారాయణపేట జిల్లాలో మొత్తం 146 విగ్రహాలను ఏర్పాటు చేయడం జరిగిందని, దుర్గామాత విగ్రహాల దగ్గర పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని మంటపాల దగ్గర ఆర్గనైజర్స్ బాధ్యత కలిగిన ఇద్దరు వ్యక్తులు రోజుమొత్తం ఉండాలని వారు మండపాల దగ్గర అప్రమత్తంగా ఉండి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తగా చూసుకోవాలని తెలిపారు. దుర్గామాత ఉత్సవాల్లో టపాసులు నిషేధించడం జరిగిందని, డిజె లకు ఎలాంటి అనుమతి లేదు అని, చిన్నపాటి లౌడ్ స్పీకర్ ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. సోషల్ మీడియాలో అనవసర విషయాలు షేర్ చేయరాదని ఒకరి మనోభావాలు దెబ్బతీసే విధంగా పోస్టులు పెట్టరాదని అలాంటి వారిపై నిఘా ఉంచి వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అలాగే సోషల్ మీడియాలో ప్రచారం అయ్యే అసాత్యా పచారాలను ప్రజలు నమ్మరాదని తెలిపారు. అత్యవసర సమయంలో డయల్ 100కి కాల్ చేసి పోలీసు వారికి సమాచారం ఇవ్వాలి అని ఎస్పీ తెలిపారు.

## ఉమామహేశ్వరాలయంలో వైభవంగా మహాలయ అమావాస్య వేడుకలు



మక్తల్ మేజర్ న్యూస్ పట్టణంలోని ఆజాద్ నగర్ లో వెలిసిన ఉమామహేశ్వరాలయంలో మహాలయ అమావాస్య వేడుకలు వైభవంగా జరిగాయి . అమావాస్య సందర్భంగా ఆలయ అర్చకులు సిద్ధరామయ్య స్వామి ఆధ్వర్యంలో తెల్లవారుజామున 4:30 గంటలకు స్వామివారికి మహన్యాసపూర్వక అభిషేకం నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు స్వామివారి అభిషేకాలు చేయించి మొక్కులు చెల్లించుకున్నారు .అనంతరం స్వామి వారికి ప్రత్యేక అలంకరణ గావించారు .అమావాస్య సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భజన కార్యక్రమం చేపట్టారు .మధ్యాహ్నం మహామంగళ హారతి అనంతరం ఉందేకోడ్ సుశీలమ్మ కాళప్ప దంపతుల జ్ఞాపకార్థం రవి ట్రేడర్స్ వి.ఉమాదేవి రవి కుమార్ దంపతులు అన్నదాత కర్తలుగా వ్యవహరించి భక్తులకు అన్నదానం చేపట్టారు. పెద్ద ఎత్తున తలవచ్చిన భక్తులు స్వామి వారిని దర్శించుకుని అన్నప్రసాదాలు స్వీకరించి తరించారు .ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు బి.ఆంజనేయులు సూర్య ,మరాఠీ బాల్ రాజ్ ,బి.శ్రీనివాసులు, పోలేపల్లి అనంతకుమార్ ,నారాయణ రెడ్డి ,సివి. ప్రవీణ్, వాకిటి అంజయ్య ,బి.నాగరాజు, సివి.నరేష్, పెద్ద వెంకటయ్య, గుడిగండ్ల శ్రీనివాసరెడ్డి ,నాని, రవి,అమరచింత శివరామ్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి కొండా సురేఖకు హరీశ్ రావు, కేటీఆర్ క్షమాపణ చెప్పాలని డిమాండ్

### - టిపిసిసి గద్వాల నియోజకవర్గ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ ధరూర్ రవి



**ధరూర్ మేజర్ న్యూస్** రాష్ట్ర మంత్రి కొండా సురేఖ మీద సోషల్ మీడియాలో చేసిన పోస్ట్‌పై టిపిసిసి గద్వాల నియోజకవర్గ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ ధరూర్ రవి తీవ్రంగా స్పందించారు. సురేఖపై ట్రోలింగ్ చేసింది ముమ్మాటికి బీఆర్ఎస్ కార్యకర్తలే అన్నారు. సురేఖను ట్రోలింగ్ చేసిన వివరాలను కాంగ్రెస్ కార్యకర్తలు సేకరించి రాష్ట్ర వ్యాప్తంగా స్టేషనల్లో కేసులు పెట్టనున్నమని జంగా ధరూర్ రవి మీడియా ద్వారా తెలిపారు.సమాజంలో అవగాహన లేని సన్యాసులుగా బిఆర్ఎస్ నాయకులు అధికారం కోల్పోయిన మతిస్థిమితం లేని విధంగా మహిళా మంత్రిగా ఉన్న మహిళా అనే భయం లేకుండా బిఆర్ఎస్ నేతలకు ప్రవర్తిస్తున్నారని, కాంగ్రెస్ కుటుంబ సభ్యులు ఇటువంటి వాటిని చూస్తూ ఊరుకోరన్నారు. ముఖ్యంగా మహిళా నాయకులను కించపరిచే ప్రయత్నం చేస్తే తప్పకుండా మూల్యం చెల్లించవలసి వస్తుందని సోషల్ మీడియా కో ఆర్డినేటర్ ధరూర్ రవి బిఆర్ఎస్ నాయకులపై మండిపడ్డారు.

## గాంధీ విగ్రహావిష్కరణలో పాల్గొన్న ఎమ్మెల్యే



**అలంపూర్ మేజర్ న్యూస్:** మహాత్మాగాంధీ జీవితమే మన అందరికి ఆదర్శం కావాలని అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు అన్నారు. మంగళ వారం రోజు అలంపూర్ నియోజ కవర్గంలోనీ ఉండవెల్లి మండల పరిధిలోని తక్కశిల గ్రామంలో మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా గాంధీ విగ్రహ ఆవిష్కరణలో పాల్గొని గాంధీ విగ్రహానికి మరియు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహాత్మా గాంధీ జీవితమే మనకంత ఆదర్శం కావాలని, ప్రతి ఒక్కరు ఆయన జీవితచరిత్ర ని చదివి ఆయన చూపిన బాటలో నడవాలని పిలుపునిచ్చారు .మన పనులను మనమే చేసుకోవాలని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## చీపురు పట్టిన మున్సిపల్ కమిషనర్ - పరిశుద్ధ సిబ్బందిని సన్మానించిన కమిషనర్, వైస్ చైర్మన్



**అలంపూర్ మేజర్ న్యూస్:** జోగుళాంబ గద్వాల జిల్లా అల్లంపూర్ పురపా లక సంఘం కార్యా లయంలో నేడు గాంధీ జయంతి వేడుకలను మున్సిపల్ కమిషనర్ సరస్వతి , వైస్ చైర్మన్ శేఖర్ రెడ్డిలు ఘనంగా నిర్వహించారు. వారు మాట్లాడుతు పట్టణాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరుతూ భారత దేశ స్వాతంత్ర్యం కోసం గాంధీజీ అహింసా మార్గంలో పోరాడి దేశానికి స్వేచ్ఛను ప్రసాదించారని కొనియాడారు. స్వచ్ఛత ఈ సేవలో భాగంగా మున్సిపల్ కమిషనర్ సరస్వతి, వైస్ చైర్మన్ శేఖర్ రెడ్డి కౌన్సిలర్లు చీపుర్లు పట్టి పరిశుద్ధ సిబ్బందితో కలిసి రోడ్లను శుభ్రం చేశారు. గాంధీ జయంతి సందర్భంగా స్వచ్ఛ ఈ సేవలో భాగంగా పారిశుద్ధ కార్మికులను పాత మున్సిపల్ కార్యాలయం నందు శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ శేఖర్ రెడ్డి, కౌన్సిలర్స్ ఇంతియాజ్ అలీ సూక్ష్మ, ఈ వెంకటరామయ్య శెట్టి, పెద్ద ముక్తార్ అహ్మద్, జూనియర్ అసిస్టెంట్లు నారాయణ, వార్డు ఆఫీసర్లు, సిబ్బంది, మెప్మ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## డీఎస్సీలో ప్రతిభ కనబరిచిన ఆత్మకూర్ వాసి
### - స్కూల్ అసిస్టెంట్ గణితంలో జిల్లా ఫస్ట్ ర్యాంక్



**ఆత్మకూర్, మేజర్ న్యూస్:** పట్టుదలను నమ్ముకున్న పేదింటి బిడ్డ ఇష్టపడి చదివాడు. కాలాన్ని హరించే వ్యాపకాలను వదిలేసి.. పగలు,రాత్రి పుస్తకాలతో కుస్తీ పట్టారు. చివరికి సర్కార్ కొలువుల సాధనలో ప్రతిభ కనబరిచాడు. రాష్ట్ర ప్రభుత్వం సోమవారం విడుదల చేసిన డీఎస్సీ 2024లో స్కూల్ అసిస్టెంట్ గణితం విభాగంలో వనపర్తి జిల్లా ఆత్మకూర్ పట్టణానికి చెందిన మహమూద్ పాష జిల్లాస్థాయిలో మొదటి ర్యాంకు సాధించాడు. ఆత్మకూర్ సంజీవ్ నగర్ కాలనీకి చెందిన చిరు వ్యాపారి ఖాజా పీర్, రజియా సుల్తాన కుమారుడు మహమూద్ పాష 73.70 మార్కులతో జిల్లాస్థాయిలో మొదటి ర్యాంకు సాధించాడు. కాగా తండ్రి ఖాజా పీర్ చిరు బట్టల వ్యాపారి. బైక్ పై ఊరూరు తిరుగుతూ బట్టలు విక్రయిస్తాడు. డీఎస్సీలో స్కూల్ అసిస్టెంట్ గణితంలో జిల్లా ర్యాంకు సాధించడంలో తల్లిదండ్రులు, కుటుంబ సభ్యుల ప్రోత్సాహం మరువలేదనిదని మహమూద్ పాష తెలిపారు. ప్రస్తుతం గద్వాల రాంనగర్ ప్రభుత్వ పాఠశాలలో ఎస్జీటీగా కొనసాగుతున్నానని, తాజాగా ఎంపికైన స్కూల్ అసిస్టెంట్ ఉద్యోగంలో చేరుతానని పేర్కొన్నారు. ప్రాథమిక విద్య ఆత్మకూరులో, ఇంటర్, డిగ్రీ వనపర్తిలో, బీఈడీ మహబూబ్ నగర్ లో పూర్తిచేశానని, సొంతంగా మెటీరియల్ సిద్ధం చేసుకుని పోటీపరీక్షలకు సన్నద్ధమయ్యానని మహమూద్ పాష ఈ సందర్భంగా వివరించారు. ఇదిలా ఉండగా మహమూద్ పాష జిల్లా ర్యాంక్ సాధించడం పట్ల పలువురు ఆత్మకూర్ మున్సిపాలిటీ చైర్ పర్సన్ గాయత్రి రవి కుమార్ యాదవ్, వైస్ చైర్మన్ వై విజయభాస్కర్ రెడ్డి, కౌన్సిలర్ మండ్ల రామకృష్ణ, తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

# చిరు వ్యాపారులతో, వాహనదారుల ఇబ్బందులు

**- అధికారుల నిర్లక్ష్యంతో వాయిదా పడుతున్న వేలంపాట - తాగుబోతులకు అడ్డగా సమీకృత మార్కెట్ యార్డ్**
**- లక్షల ఆదాయం కోల్పోతున్న మున్సిపాలిటీ - రోడ్డుపై విచ్చలవిడిగా చిరు వ్యాపారాలు**







**ఐజ మేజర్ న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లాలోని ఐజ మున్సిపాలిటీలో అధికారులు ఆడిందే ఆట పాడిందే పాటగా ప్రభుత్వ సొమ్ము పోతే పోనీ ప్రజలు ఇబ్బంది పడితే పడని మాకేమిటి అనే ధోరణిలో అధికారులు పాలకమండలి అవలంబిస్తున్నారు. ఐజ మున్సిపాలిటీకి వచ్చే లక్షల రూపాయల ఆదాయాలను మున్సిపల్ అధికారులు పాలకమండలి నిర్లక్ష్యంతో ఆదాయాన్ని చూడాల్సి వస్తుంది. కోట్ల రూపాయలు పెట్టి ఐజ మున్సిపాలిటీలో సమీకృ త మార్కెట్ యార్డ్ భవనాన్ని నిర్మించారు ప్రారంభోత్సవం చేశారు కానీ వాటి ద్వారా వేలం వేసి ఆదాయాన్ని సమకూర్చాల్సిన బాధ్యత మున్సిపల్ అధికాం ుంలపై ఎంతైనా ఉంది. సమీకృత మార్కెట్ యార్డ్ అంటే వివిధ రకాల వ్యాపారస్తులు ఈ మార్కెట్ యార్డులలో వేలంపాట దక్కించుకు న్న వారు ఆయా గదులలో తమ వ్యాపారాల ను కొనసాగించాల్సి ఉంది. సమీకృత మార్కెట్ యార్డ్ భవనం ప్రారంభించిన ఒకవైపు అధికారుల నిర్లక్ష్యంతో మరోవైపు రోడ్లపై చోటామోటా వ్యాపారస్తుల తో వాహనదారులు ప్రజలు రోడ్లపై వెళ్లాలంటే భయాందోళనకు గురవుతున్నారు. ప్రధానంగా పాత బస్టాండ్ నుండి తెలంగాణ చౌరస్తా వరకు వాహనదారులు వెళ్లేటప్పుడు ఏ ప్రాంతంలో ఎక్కడ ప్రమాదం జరుగుతుందో అన్న భయాన్ని గుండెల్లో తలుచుకుంటూ వాహనాన్ని నడపవలసి వస్తుంది. వాహనదారులు భయాందోళనకు గురవుతున్నారు అంటే రోడ్లపై చిన్న చిన్న వ్యాపారస్తులు ఇరువైపులా ఏర్పాటు చేసుకొని ఉండటంతో రోడ్లు రద్దీగా ఉన్న సందర్భంలో ఈ ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయని ఆరోపణలు దండుగా వెలువెత్తుతున్నాయి. ఐజ మున్సిపాలిటీలో వ్యాపారస్తులు పెద్ద ఎత్తున వివిధ ప్రాంతాల నుండి వచ్చి ఇక్కడ స్థిర నివాసం ఏర్పాటు చేసుకొని రోడ్లపై చిన్న చిన్న వ్యాపారాలు పెట్టడంతో రోజురోజుకు రోడ్లపై పెట్టిన చిన్న వ్యాపారస్తుల ద్వారా ఆ వ్యాపారాలు ఎక్కువ కావడంతో ఒకవైపు పందులు మరోవైపు కుక్కలు రోడ్లపై విచ్చలవిడిగా తిరగడంతో ప్రమాదాలకు నిలయంగా ఐజ మున్సిపాలిటీ నిలుస్తుందని చెప్పవచ్చు. ప్రతిరోజు మున్సిపాలిటీ పారిశుద్ధ కార్మికులు ఉదయాన్నే రోడ్లన్నీ శుభ్రం చేస్తున్న మరోవైపు చిరు వ్యాపారులు రోడ్లపై వివిధ రకాల కూరగాయలు పండ్లు రోడ్డుపై వేయడంతో ఈ ప్రమాదాలకు ఒక కారణమని చెప్పవచ్చు.

**అధికారుల నిర్లక్ష్యంతో వాయిదా పడుతున్న వేలంపాట...** ఐజ మున్సిపాలిటీ అధికారుల పాలకమండలి, నిర్లక్ష్యంతో కోట్ల రూపాయలతో నిర్మించిన సమీకృత మార్కెట్ యాడ్ సముదాయమును వేలం పాటను వేయలేకపోతు న్నారని ఆరోపణలు దండుగా వెలువెత్తుతున్నాయి. ఒక్కొక్క షాపుకు వేల రూపాయలు డీడీలు కట్టాలని చెప్పడంతో ఆ వేల రూపాయలను కట్టి పాట పాడుదాం అన్న వేలంపాటదారులు అంత డబ్బులు కట్టలేక లబోదిబోమంట ున్నారు. మరోవైపు పాలకమండలి సరైన నిర్ణయం తీసుకోక తమకు ఇష్టం వచ్చినట్లు ఒక్కొక్క షాపుకు ఒక్కొక్క ధరను నిర్ణయించి తీర్మానాలు చేయడంతో అధికారులు అదే తరహాలో అమలు చేయడంతో వేలంపాట నిలిచిపోతుందని ఆరోపణలు ప్రజలలో వస్తున్నాయి. పాలకమండలి అధికారులు కలిసి సమీకృత మార్కెట్ యార్డ్ సముదాయంపై సరైన నిర్ణయం తీసుకోవడం లేదని వారికి ఇష్టం వచ్చిన తీరులో ధరలు నిర్ణయిస్తున్నారని వారిపై ప్రజలు మండిపడడం జరుగుతుందని ఆరోపణలు వెల్లువెత్తుతున్నా యి. ప్రభుత్వ ధనం అంటే ప్రజల సొమ్ము ప్రజల సొమ్ముతో నిర్మించిన సమీకృత మార్కెట్ యార్డ్ సముదాయం కోట్లతో నిర్మించిన భవనాలను రోడ్డుపై దిష్టిబొమ్మల అగపిస్తున్నాయని ఆరోపణలు వస్తున్నాయి.

**తాగుబోతులకు అడ్డగా సమీకృత మార్కెట్...** ఐజ మున్సిపాలిటీలో కోట్ల నిధులతో నిర్మించిన సమీకృత మార్కెట్ యార్డ్ పగలు ,రాత్రి ,అయిందంటే తాగుబోతులకు అడ్డగా నిలయంగా మారుతుంది. సమీకృత మార్కెట్ యార్డ్ లో తాగుబోతులకు అడ్డగా నిలయంగా ఉన్న ఈ గదులలో మద్యం సీసాలు కాంపౌండ్ ఆవరణలో అగుపిస్తున్నాయి. మార్కెట్ యార్డును మూడు కాలాలపాటు కాబాటాల్సిన మున్సిపల్ అధికారులు నిర్లక్ష్యం వల్ల మద్యం బాబులకు ఇది ఒక వైన్ షాప్ గా అడ్డగా మారిందని చెప్పవచ్చు. మున్సిపల్ సిబ్బంది నుంచి సిబ్బందిని సమీకృత మార్కెట్ యార్డ్ లో విధులు ఏర్పాటు చేసి మద్యం బాబులు రాకుండా చూడాల్సిన బాధ్యత మున్సిపల్ అధికారులపై ఎంతైనా ఉంది అని చెప్పవచ్చు.

**రోడ్లపై విచ్చలవిడిగా చిరు వ్యాపారస్తులు...** ఐజ మున్సిపాలిటీ లోని రోడ్లపై చిరు వ్యాపారస్తులు వ్యాపారాలు విచ్చలవిడిగా అగుపిస్తున్నాయి. వివిధ కాలనీల నుండి ప్రజలు రోడ్లపై వచ్చారంటే ప్రధానంగా చిరు వ్యాపారస్తుల ద్వారా ఇబ్బందులు పడవలసి వస్తుంది. స్కూల్ బస్సులు ఆర్టీసీ బస్సులు ద్విచక్ర వాహనదారులు వివిధ రకాల వాహనదారులు తమ అనుకున్న గమ్యానికి చేరుకోవాలంటే ఈ చిరు వ్యాపారస్తుల ద్వారా ఇబ్బందులను ఎదుర్కొని అనుకున్న సమయానికి గమ్యస్థానాలకు చేరుకోలేకపోతున్నారని ఆరోపణలు దండిగా వెల్లువెత్తుతున్నాయి. అనేకసార్లు రోడ్లపై వేసుకున్న చిరు వ్యాపారులు వాటిని తీసేయాలని ప్రజల నుండి అనేకసార్లు మున్సిపల్ అధికారులకు విన్నవించిన నిర్లక్ష్యంలో నీడను వదలని విధంగా అధికారుల నిర్లక్ష్యంతో మాకేమి పట్టిందిలే అనుకునే ధోరణిలో ఉన్నారని ప్రజలు అధికారులపై మండిపడుతున్నారు. తూతూ మంత్రంగా మున్సిపల్ అధికారులు తమ సిబ్బందిని వెంటబెట్టుకొని చిరు వ్యాపారులు రోడ్లపై వ్యాపారాలు చేయకూడదని చేయడం తప్ప వాటిని పూర్తిస్థాయిలో తొలగించే విధంగా చర్యలు తీసుకోలేదని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

**లక్షల ఆదాయం కోల్పోతున్న మున్సిపాలిటీ...** ఐజ మున్సిపాలిటీ అంటే జోగులాంబ గద్వాల జిల్లాలో ఆదాయం ఉన్న ఒక ప్రత్యేకమైన ఐజ మున్సిపాలిటీగా జిల్లాలో గుర్తింపు ఉంది. లక్షల ఆదాయం వచ్చే ఆ మున్సిపాలిటీ ని అధికారులు నష్టం చేకూర్చే విధంగా తమ విధులను మిత్రమత్తులో ఉండి నిద్రపోతున్నారని ఆరోపణలు దండిగా వెల్లువెత్తుతున్నా యి. కోట రూపాయలతో ఐజ మున్సిపాలిటీలో సమీకృత మార్కెట్ యార్డ్ గదులను నిర్మించి నేటికీ చాలా రోజులు అవుతున్న వాటి ద్వారా మున్సిపాలిటీకి ఆదాయం వస్తుందని సంబంధిత అధికారులు అనుకోకుండా వదిలేయడంతో మున్సిపాలిటీకి ఆదాయాన్ని గండి కొడుతున్నారని ఆరోపణ లు ఉన్నాయి. గదులను నిర్మించి ప్రారంభించి వదిలేసారే తప్ప వాటిని వేలం పాట ద్వారా వేలం వేసి ఆదాయం సమకూర్చాలని ఆలోచన అధికారులకు లేకపోవడం చాలా నిర్లక్ష్యమని అధికారుల పై ప్రజలు మండిపడుతున్నారు. ఆలంపూర్ తాలూక లోని వడ్డేపల్లి అలంపూర్ మున్సిపాలిటీలలో సమీకృత మార్కెట్ యార్డ్ పనులు పూర్తికాక నిలిచిపోయి ఉన్నాయి కానీ ఐజ మున్సిపాలిటీలో కోట్ల రూపాయలతో నిర్మించి కట్టిన సమీకృత మార్కెటింగ్ సముదాయమును పూర్తిస్థాయిలో అధికారుల అధికారులు ఉపయోగించి పాలకమండలి వారి సహాయంతో పూర్తిస్థాయిలో ఒక్కొక్క గది వేలంపాటకు వేళలో కాకుండా తక్కువ స్థాయిలో వేలంపాటదారుడు వేలంపాట పాడే విధంగా ధరను నిర్ణయించి సమీకృత మార్కెట్ యార్డ్ గదులన్నీ అద్దెకు ఇచ్చి లక్షల రూపాయల ఆదాయాన్ని సమకూర్చాలని ప్రజలు జిల్లా కలెక్టర్ ను కోరుతున్నారు. ఇకనైనా మున్సిపాలిటీ అధికారులు పాలకమండలి సభ్యులు నిర్లక్ష్య ధోరణి వదిలి వాయిదాలు వేయకుండా సమీకృత మార్కెటింగ్ గదులను తక్కువ ధర పద్ధతిలో గదుల వేలంపాటను ఏర్పాటు చేయాలని ఒకేసారి పెద్ద ఎత్తున వేళలో డీడీలు కట్టి వేలంపాట కట్టాలని ఆలోచనను విరమించుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

**రోడ్లపై చిరు వ్యాపారాలు ఉండకుండా చూస్తాం...** ప్రజలు రోడ్లపై ఇబ్బంది పడుతున్న మాట వాస్తవమే రేపటినుండి రోడ్లపై చిరు వ్యాపారాలు ఉండకుండా చూస్తాం. సమీకృత మార్కెట్ యార్డ్ ద్వారా మున్సిపాలిటీకి లక్షలలో ఆదాయం సమకూరే విధంగా చర్యలు తీసుకుంటాం. మున్సిపల్ పాలకమండలితో చర్చించి సమస్యను పరిష్కారమయ్యే విధంగా కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్తాం.

**– కమిషనర్ లక్ష్మారెడ్డి**

# ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై అధ్యయనం చేయాలి

### - సిపిఎమ్ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు జాన్ వేస్లీ

**వీపనగండ్ల. మేజర్ న్యూస్:** రానున్న రోజుల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పార్టీ అజెండాలో పొందుపరచి గ్రామాల సందర్శనలో గుర్తించి ప్రజా పోరాటాలకు సిద్ధమై సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని సిపిఎమ్ రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యుడు జాన్ వేస్లీ అన్నారు. మండలంలోని బొల్లారం గ్రామ జనరల్ బాడీ సమావేశాన్ని వి. కృష్ణయ్య అధ్యక్షతన నిర్వహించగా ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక ఉన్మాదానికి వ్యతిరేకంగా ఉద్యమించాలన్నారు. అదే విదంగా రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీల అమలుకు ప్రజలతో కలిసి ఉద్యమించాలని ఆయన డిమాండ్ చేశారు. గ్రామకమిటీ ఎన్నిక ఈ సందర్భంగా నూతన గ్రామకమిటిని ఎన్నుకున్నారు. నూతన గ్రామ కార్యదర్శిగా బాలగౌడ్ తో పాటు పలువురిని సభ్యులుగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి జబ్బార్. మండల కార్యదర్శి బాలిరెడ్డి. మండల కార్యవర్గ సభ్యుడు మండ్ల కృష్ణయ్య. సీనియర్ నాయకులు నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆలయాలను దర్శించుకున్న ఆర్థిక శాఖ జాయింట్ కమిషనర్



**అలంపూర్ మేజర్ న్యూస్:** అష్టాదశ శక్తి పీఠాలలో ఐదవ శక్తిపీఠమైన శ్రీ జోగులాంబ దేవి బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయాలను తెలంగాణ ఆర్థిక శాఖ జాయింట్ కమిషనర్ హరిత కుటుంబ సమేతంగా ఆలయాలలో ప్రత్యేక పూజలు చేశారు. అంతకుముందు వారికి ఆలయ ఈవో పురేందర్ కుమార్ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ముందుగా బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయంలో అభిషేకం జోగులాంబ అమ్మవారి ఆలయంలో కుంకుమార్చన పూజలు చేశారు. అర్చకులు ఆలయాల విశిష్టతల గురించి వారికి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు తదితరులు ఉన్నారు.

## నేటి నుంచి 12 వరకు వాసవి దేవాలయంలో దసరా నవరాత్రి ఉత్సవాలు



**మక్తల్ మేజర్ న్యూస్** పట్టణంలో వెలిసిన వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో 19వ దసరా నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి,స్థానిక తాహసిల్దార్, పోలీసు శాఖ యస్.ఐ, మున్సిపల్ చైర్ పర్సన్, మున్సిపల్ కమిషనర్, ఎంపీడీవో,ఫైర్ స్టేషన్, పలు డిపార్ట్మెంట్ లకు నవరాత్రి ఉత్సవాల ఆహ్వాన పత్రిక ఆర్యవైశ్య యువజన సంఘం ఆధ్వర్యంలో అందజేయడం జరిగింది. అదేవిధంగా నవరాత్రి ఉత్సవాల కమిటీ సభ్యులు మాట్లాడుతూ... వాసవి మాత ఆలయంలో గత 18 సంవత్సరాల నుండి నేడు 19వ సంవత్సరంలో అంగరంగ వైభవంగా దసరా నవరాత్రి ఉత్సవాలు నేటి నుంచి 12 వరకు జరుగుచున్నవి. పట్టణ పరిసర గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనవలసిందిగా వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య యువజన సంఘం నాయకులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే ఆర్థిక సహాయం



**గోపాలపేట మేజర్ న్యూస్:** గోపాలపేట మండలం మున్ననూరు గ్రామానికి చెందిన అడ్డాకుల ఆశమ్మ (67) అనారోగ్యంతో మృతి చెందడంతో ఆ కుటుంబానికి వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి 5000 రూపాయలు పంపించగా కాంగ్రెస్ నాయకులు అందజేశారు మృతి చెందిన విషయాన్ని ఉమ్మడి మండలాల ఇన్చార్జి సత్య శిలా రెడ్డి గ్రామ అధ్యక్షుడు దిరుమల్లు యాదవ్ లు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడంతో ఆయన స్పందించి మానవతా దృక్పథంతో రూపాయలను పంపించగా కాంగ్రెస్ నాయకులు అందజేశారు సత్యం రాజేశ్వర్ రెడ్డి చిన్న నరసింహ రాములు నరేందర్ గోవర్ధన్ రెడ్డి చిన్నయ్య రాజు స్వామి శ్రీనివాసులు చంద్రయ్య తదితరులు ఉన్నారు

## ప్రమాదవశాత్తు బావిలో పడి మత్స్య కార్మికుడు మృతి





**అమరచింత, మేజర్ న్యూస్:** ప్రమాద వశాత్తు బావిలో పడి మత్స్య కార్మికులు మృతి చెందిన సంఘటన బుధవారం అమరచింత మున్సి పాలిటీలో జరిగింది. ఎస్సై బి. సురేష్ కథనం ప్రకారం అమరచింత పట్టణానికి చెందిన మత్స్య కార్మికుడు దివిటి బాలరాజు (39) గత రెండు రోజులుగా కనిపించకపోవడంతో బుధవారం పట్టణానికి సమీపంలో ఉన్న ఓ బావిలో శవమై కనిపించినట్లు తెలిపారు. మృతుడు చేపల వేటకు వెళ్లి ప్రమాదవశాత్తు కాలుజారి బావిలో పడి మృతి చెందినట్లు బంధువుల ద్వారా తెలిసిందని ఎస్సై తెలిపారు. మృతునికి ఇద్దరు మగ పిల్లలు ఉన్నట్లు తెలిపారు. మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందించుటకు ప్రభుత్వం ఏర్పాటు చేయాలని మత్స్య కార్మిక సంఘం నాయకులు టివి రవి, రవికాంత్, వెంకటన్న, నాగరాజు, శ్రీనివాసులు కోరారు.

# తెగుళ్లతో సతమతమవుతున్న రైతాంగం



**గోపాలపేట మేజర్న్యూస్ :** ఒకప్పుడు మండలంలో కాలువలు లేక బోర్లు పడక చెరువులు నిండక రైతులు నానాక ఇబ్బందులతో వరి పంట వేసుకునేవారు అయితే నేడు ఆ పరిస్థితి లేకుండా పోయింది మండలానికి కల్వకుర్తి ఎత్తిపోతల పథకం ద్వారా కాలువలతో చెరువులు నింపడంతో రైతులు వరి పంటపై మక్కువ చూపుతున్నారు మండలంలో ఆశాజనకంగా వరి పంటలు వేస్తున్నారు ఈ ఏడాది ఖరీఫ్ సీజన్లో మండలంలో ఎక్కడ చూసినా వరి పైర్లు అగుపిస్తున్నాయి కాలువల ద్వారా చెరువులు కుంటలు నీటితో నిండడంతో బయలు పొలాలను సైతం చదును తో కొత్తగా మడికట్టు చేసి వరి పంటలు వేస్తున్నారు వ్యవసాయఅధికారుల అంచనా ప్రకారం దాదాపు 12,247 హెక్టార్లలో వరి పంట నాటుకున్నారు అయితే అధికారుల అవగాహనతో నూతన వరి పంట విధానంతో వెదజల్లే పద్ధతితో ఎక్కువ మంది రైతులు వరి పంటను వేసుకున్నారు దీంతో పెట్టుబడి తగ్గుతుందని రైతులు తెలిపారు మండలంలో చాకల్ పల్లి ఏదుట్ల గ్రామాలలో 80 శాతం మంది రైతులు వెదజల్లే పద్ధతిని అవలంబించారు కాగా ఈ ఏడాది ఖరీఫ్లో వరి పంటకు తెగులతో సతమతమవుతున్నారు ఆకు ఎండు తెగులు, దోమపోటు, ఆకు చుట్టు పురుగు, కాండంతో పురుగు లతో బాధపడుతున్నారు ఆశించిన స్థాయిలో వరి పంటలు వస్తాయో లేదన్న సందిగ్ధంలో ఉన్నారు ఆకు ఎండు తెగులుతో ఆకుల చివర భాగంలో పసుపు రంగు మచ్చలు అంచుల నుంచి కిందికి వ్యాపిస్తాయని పసుపు రంగు చారలు ఆకు ఒకవైపు లేదా రెండు వైపులా కనిపిస్తుందని ఈ తెగులు తీవ్రంగా ఉన్నప్పుడు ఆకులు ఎండి గడ్డిల ఎర్రగా కనిపిస్తాయని రైతులు తెలిపారు కాండం తొలుచు పురుగుతో వరి పంట మొగిలిల వద్ద పురుగు తిని లాగినప్పుడు తేలికగా ఊడి వస్తుందని రైతులు తెలిపారు అంతేకాక దోమపోటు తెగుళ్లు అగుపిస్తుందని తెలిపారు నివారణకు అధికారులు సూచనలు చేస్తున్నారు ఆకు చుట్టు పురుగు ను పూర్తిగా నివారించే మందులు లేవు కానీ కాపర్ హైడ్రాక్సైడ్ 400 గ్రాములు ఎకరానికి పిచికారి చేయాలని లేదా స్ట్రెప్టోమైసిన్ సల్ఫేట్ పిచికారి చేయాలని తెలిపారు అదేవిధంగా ఆకు చుట్టు పురుగు నివారణకు కార్ టాప్ హైడ్రోక్లోరైడ్ నాలుగు గ్రాములు పిచికారి చేయాలని రైతులకు సూచించారు దోమ కాటుకు తొలిదశలో ఏసి పెట్ 76 ఎస్పీ 300 గ్రాములు ఎకరానికి పిచికారి చేయాలని సూచించారు కాండం తొలుచు పురుగు ఎకరానికి కార్ టాప్ హైడ్రోక్లోరైడ్ 4 జి గుళికలు లేదా కార్బో ఫ్యూర్ ఆన్ 3జి గుళికలు 10 కిలోల చొప్పున వేయాలని సూచించారు

## ఉమ్మడి జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష పదవులను బీసీలకే కేటాయించాలి

### -బీసీ సమాజ్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ఎం.శ్రీనివాస్ సాగర్ డిమాండ్



**మహబూబ్నగర్ మేజర్ న్యూస్ :** ఉమ్మడి పాలమూరు జిల్లాలోని ఐదు జిల్లాలకు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా బీసీలకు కేటాయించాలని బీసీ సమాజ్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు, రాష్ట్ర కార్యదర్శి ఏం. శ్రీనివాస్ సాగర్ బుధవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఇటీవల ప్రకటించిన రాష్ట్రస్థాయి కార్పొరేషన్ చైర్మన్‌లలో కూడా అగ్రవర్ణ సామాజిక వర్గాలకు పెద్ద పీట వేసి బీసీలకు అన్యాయం చేశారన్నారు. ఉమ్మడి జిల్లాలో అన్ని జిల్లాల అధ్యక్ష పదవులతో పాటు, జిల్లాస్థాయిలోని ప్రధానమైన అన్ని నామినేటెడ్ పోస్టులు అత్యధిక స్థానాలు బీసీలకు కేటాయించాలని శ్రీనివాస్ సాగర్ డిమాండ్ చేశారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని నియోజక వర్గాలలో అత్యధిక బీసీ సామాజిక వర్గం ఉంది కనుక ప్రభుత్వం ఆలోచించి బీసీలకు పెద్దపీట వేయాలని లేనిపక్షంలో భవిష్యత్తులో జరగబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీల నుంచి తీవ్ర వ్యతిరేకతను కూడగట్టుకోవాల్సి వస్తుందన్నారు.

## ఘనంగా కెవిపిఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**పాలమూరు మేజర్న్యూస్ :** కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం ఆవిర్భావ దినోత్సవ వేడుకలు బుధవారం జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక ఎన్సిసి భవనం దగ్గర కెవిపిఎస్ జెండాను ఆ సంఘం జిల్లా అధ్యక్షులు మాణిక రాజు ఎగురవేశారు. అనంతరం కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం కురుమయ్య మాట్లాడుతూ కెవిపిఎస్ ఏర్పడి 26 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగాఆవిర్భావ దినోత్సవాలు జరుపుకుంటున్నామన్నారు. 1998 అక్టోబర్ 2న ఆత్మగౌరవం సమానత్వం కుల నిర్మూలన, లక్ష్యాలతో ఏర్పడిందన్నారు. గడిచిన 26ఏళ్లలో అంటరానితనం, వివక్షత పైన అనేక ఆందోళన పోరాటాలు నిర్వహించిందన్నారు. దళితులపై దాడులకు వ్యతిరేకంగా ప్రతిఘటన ఉద్యమాలు నిర్వహించి, బాధితులకు న్యాయం జరిగేలా చేసిందన్నారు. కాలంలో సంక్షేమ వసతి గృహ విద్యార్థుల మెస్ చార్జీలు పెంచాలని, కులాంతర చేసుకున్న వారికి పది లక్షల ఆర్థిక సహాయం ఇవ్వాలని పోరాటం నిర్వహించిందన్నారు. ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ బాధితులకు, తక్షణమే ఆర్థిక సహాయం అందించాలని, ఎస్సీ ఎస్టీలకు ఉచిత కరెంట్ అమలు చేయాలని ధర్నాలు చేయడంతో పాటు , సబ్ ప్లాన్ చట్టం, ఎస్సీ ఎస్టీ కమిషన్, జస్టిస్ పున్నయ్య కమిషన్లు ఏర్పాటు చేసేంతవరకు పోరాడి విజయం సాధించిందన్నారు. రానున్న కాలంలోనూ దళితుల సమస్యలపై పోరాటం చేసేందుకు కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. కెవిపిఎస్ పట్టణ కార్యదర్శి ఆది విష్ణువర్ధన్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు వేణు, మనోహర్, వెంకటేష్ పాల్గొన్నారు.

# నిరుపేదలకు అండగా నిలుస్తున్న కోన రాజశేఖర్

### - జీకేఆర్ పౌండేషన్ ఆధ్వర్యంలో వివాహాలకు పుస్తె మెట్టలు పంపిణీ



దేవరకద్ర మేజర్ న్యూస్ : దేవరకద్ర నియోజకవర్గంలో పలు గ్రామాలలో ఇటీవల వర్షాలకు కురిసిన ఇండ్లకు గాను మట్టి మీద లకు ఇల్లు కట్టుకోవడానికి పేదలకు కోల్పోయిన వారికి వారి సహాయార్థమై వారి కృషితో ఒక్కొక్కరికి పాతిక వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడం కంటే గొప్ప కార్యం మరొకటి ఉండదని ఈ సందర్భంగా ఆయన వెల్లడించారు. గత 5. సంవత్సరాలుగా కోన రాజశేఖర్ తన సేవా కార్యక్రమాలను కొనసాగించడం పట్ల ప్రజలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఎలాంటి స్వార్థం లేకుండా నిస్వార్థంగా ఎక్కడ ఆపతన్న అక్కడ వెళ్లి తమ వంతు పేదలను ఆదుకోవడం జరిగిందని ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఆయన సేవలో ఇంకా పేద ప్రజల. మహిళ తల్లులకు నిరుపేద కుటుంబానికి చెందినటువంటి ఎవరైనా సరే వివాహ వేడుకల్లో పూస్తే మెట్టలు 500 కు పైగా పంపిణీ చేశారు





అదేవిధంగా. మండలంలోని ఈ గ్రామంలోని ఎవరైనా చనిపోతే మట్టి ఖర్చులకోసం నిరంతరం 5000 రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందిస్తున్నారు ఇలా దేవరకల నియోజకవర్గం లో ఎక్కడైనా సరే సమస్య ఉందని చెప్పిన సమాచారం వెంటనే అక్కడికి వెళ్లి వారికి తోచినంత ఆర్థిక సహాయాన్ని జీకేఆర్ ఫౌండేషన్ మరియు దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి వారి ఆధ్వర్యంలో ఇవ్వడం జరుగుతుందని వారు తెలిపారు ఇన్ని సహాయం చేస్తున్న సందర్భంగా వారిని వివరణ అడగగా దేవకద్ర మండలం గ్రామాల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని. కాంగ్రెస్ పార్టీ అంటే ఎంతో అభిమానం అని. నిరంతరం తన వంతు సహాయంగా అందిస్తానని వారు తెలియజేశారు.

# ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

**వంగూరు మేజర్‌న్యూస్.** మండలంలో అన్ని గ్రామ పంచాయతీ కార్యాలయాల ముందు గాంధీ జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయం ముందు స్పెషల్‌ఆఫీసర్ ఎంపీడీవో విజయభాస్కర్ సిబ్బందితో కలిసి గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన సేవలను కొనియాడారు. గాంధీజీ స్ఫూర్తితో గ్రామాలను అభివృద్ధి పరచుకోవాలన్నారు. దీంతోపాటు ప్రభుత్వ కార్యాలయాలు స్వచ్ఛంద సంస్థలు కుల సంఘాలు గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.




**లింగాల, మేజర్‌న్యూస్:** సత్యాగ్రహమే ఆయుధంగా అహింసా మార్గంలో పోరాడి మనకు స్వేచ్ఛ, స్వాతంత్ర్య ఫలాలను అందించిన భారత స్వాతంత్ర సమరయోధుడు, మహోన్నత నేత,మహాత్మ గాంధీజీ దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయ నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మండల కాంగ్రెస్ నాయకులు ఉల్లంగొండ్ల రాజు అన్నారు.జాతిపిత మహాత్మాగాంధీ జయంతిని మండలంలోని వివిధ గ్రామాలలో బుధవారం ఘనంగా జరుపుకున్నారు. లింగాలలోని మహాత్మాగాంధీ విగ్రహానికి వివిధ పార్టీలు, స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పలువురు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పిస్తూ నిరాడంబరుడు అయిన బాపూజీసేవలను కొనియాడారు. కాంగ్రెస్ నాయకులు రాజు మాట్లాడుతూ గాంధీజీ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త బాలాజీ, పరమేష్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ముక్తార్, కాంగ్రెస్ నాయకులు రాయవరం మాజీ సర్పంచ్ మల్లయ్య ,మాజీ వైసీపీ కిషన్ నాయక్, శ్రీశైలం, మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఇందిర, పట్టణ మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు విజయలక్ష్మి,నందిని తదితరులు పాల్గొన్నారు. దారారం గ్రామంలో గాంధీజీ విగ్రహానికి సామాజిక కార్యకర్త డాక్టర్ నూకల శంకర బాబు పూలమాలలు వేసి గాంధీజీ బాటలో యువత పయనిస్తూ దేశంలో శాంతిని కాపాడాలని పిలుపు నిచ్చారు.











**అమ్రాబాద్ మేజర్ న్యూస్ :** ఈరోజుఅమ్రాబాద్ మండల కేంద్రంలో జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా అందరూ గాంధీ విగ్రహంతో చేరుకుని మహాత్ముడు చేసిన త్యాగఫలం ఈరోజు భారతదేశంలో అందరూ సుభిక్షంగా ఉన్నారని తెలిపారు అమ్రాబాద్ అదేవిధంగా అమ్రాబాద్ తాసిల్దారు ఆఫీస్ యందు గాంధీజీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లు అర్పించారు గ్రామ ప్రజలు పెద్దలు యువకులు అందరూ పాల్గొని మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు ఆర్యవైశ్య సంఘం పెద్దలు మలే శంకరయ్య పోలా సత్యనారాయణ శంభో వెంకటరమణ మైనార్టీ నాయకులు నిరంజన్ సురేష్ గౌడ్ చిగుర్ల కోటయ్య గంగిశెట్టి నాగరాజు పాప్శెట్టి శ్యాంసుందర్ నీళ్ల కొండయ్య లక్ష్మయ్య గోలి వెంకటయ్య నీలిజాల కృష్ణయ్య తాడం మల్లేష్ తదితరులు పాల్గొన్నారు

**పదర, మేజర్ న్యూస్,** పదర మండల కేంద్రంలో పరిధిలోని గ్రామాలలో బుధవారం నాడు ప్రజలు మహాత్మా గాంధీ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు, ఈ సందర్భంగా మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు, అహింస మార్గం ద్వారా దేశానికి స్వాతంత్రం తెచ్చిన మహాత్మా గాంధీ అడుగుజాడల్లో నడవాల్సిన అవసరం ఎంతో ఉందని జయంతి వేడుకల్లో పాల్గొన్న అధికారులు, ప్రజా ప్రతినిధులు అన్నారు, దీంతోపాటు మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా పదర మండల కేంద్రంలో పరిధిలోని గ్రామపంచాయతీలలో 2025, 26 సంవత్సరానికి గాను జాతీయ ఉపాధి హామీ పథకం ,పనుల ప్రణాళిక పై ప్రత్యేక అధికారుల ఆధ్వర్యంలో గ్రామ సభ నిర్వహించారు, ఈ కార్యక్రమంలో మద్దిమడుగు పంచాయతీ కార్యదర్శి అశోక్ కుమార్, పదర కార్యదర్శి ప్రవీణ్ కుమార్, గోపి, అంగన్వాడి టీచర్ వేణు కుమారి, ఆయా గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** మహాత్మాగాంధీ జీవన విధానం ప్రతి ఒక్కరికీ ఆదర్శమని జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ అన్నారు. బుధవారం జాతిపిత మహాత్మాగాంధీ జయంతిని పురస్కరించుకుని కలెక్టరేట్‌లోని ప్రజావాణి హాల్‌లో ఆర్డీవో మధుమోహన్ కలిసి జ్యోతి ప్రజ్వలనచేసి గాంధీచిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ శాంతి, అహింస, సత్యాగ్రహం ఆయుధాలుగా చేసుకుని దేశానికి స్వాతంత్ర్యాన్ని తీసుకువచ్చిన మహనీయుడు మహాత్మా గాంధీ అని అన్నారు. ఆర్డీవో మధుమోహన్ మాట్లాడుతూ స్వాతంత్ర ఉద్యమంలో భాగంగా జరిగిన క్విట్ ఇండియా, విదేశీ వస్త్రాల బహిష్కరణ తదితర ఉద్యమాలు ఒక్కరోజులో వచ్చినవి కావని, గాంధీజీ ప్రతి రోజూ నమ్మిన సిద్ధాంతం ప్రకారం నిరంతరాయంగా చేసిన కృషి ఫలితంగా ఉద్యమాలు సఫలీకృతం అయ్యాయని, ఒక్కరోజులో ఫలితం రాలేదన్నారు. మనమంతా గాంధేయ మార్గంలో ముందుకు వెళ్లి దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలన్నారు. మహాత్ముడి ఆశయాలను, ఆదర్శాలను అందరూ స్ఫూర్తిగా తీసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్.సి. కార్పొరేషన్ ఈ డి ఖలీల్,సాంఘిక సంక్షేమ శాఖ అధికారి ఉమాపతి, డీపీఆర్‌ఓఎం. ఏ రషీద్, వ్యసాయ అధికారి జాన్ సుధాకర్,కలెక్టరేట్ లోని వివిధ శాఖల సిబ్బంది,వార్డెన్ మాసూద్,తదితరులు పాల్గొన్నారు.












**జడ్చర్ల మేజర్ న్యూస్ :** గాంధీజీ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని బిసి జాగృతి సేన రాష్ట్ర అధ్యక్షులు బూర్గుపల్లి కృష్ణ యాదవ్ కోరారు. జడ్చర్ల మండలం బూర్గుపల్లి గ్రామంలో బీసీ సేన ఆధ్వర్యంలో గాంధీజీ విగ్రహనికి పలువురు పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నరసింహారెడ్డి, కిషోర్ కుమార్, శంకర్, రామస్వామి, యాకోబు, నాగులు, రామస్వామి, విష్ణుమూర్తి, మల్లేష్, శ్రీకాంత్, చెన్నయ్య, రాజ్, పాల్గొన్నారు.

**దేవరకద్ర మేజర్ న్యూస్ :** దేవరకద్ర మండల కేంద్రంలోని బుధవారం నాడు. గాంధీ జయంతి సందర్భంగా. స్థానిక పాత బస్టాండ్ గాంధీజీ విగ్రహం వద్ద దేవరకద్ర మండల కాంగ్రెస్ నాయకులు. అధ్యక్షులు అంజలి రెడ్డి కోన రాజశేఖర్. రామ్ పండు. కాంగ్రెస్ నాయకులు .అదేవిధంగా ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆర్యవైశ్య సంఘం కన్నయ్య. సెట్ మరియుసభ్యులు. కలిసి గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మరియు మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని గోపనపల్లి కౌకుంట్ల పుట్టపల్లి ఇలా తదితర గ్రామాలలో కూడా గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు.

**మహమ్మదాబాద్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలో గాదిర్యాల్ గ్రామంలో గాంధీ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ, సత్యం,అహింస ఆయుధాలుగా భారత దేశపు స్వేచ్ఛా స్వాతంత్ర్య సమరాన్ని ముందుండి నడిపిన జాతిపిత మహాత్మ గాంధీ గారని,మహనీయుని చిత్ర పటానికి పూలమాలలు వేసి, స్వరాజ్యం సాధించిన బాపూజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం సాకారం చేయడమే మన కర్తవ్యం కావాలని,సమాజ హితమే అభిమతంగా తన జీవితాన్నే త్యాగం చేసిన మహాత్ముడు అన్నారు. కార్యక్రమం లో మాజీ సర్పంచ్ వెంకటరామిరెడ్డి. పంచాయతీ సెక్రటరీ హాజీ. ఫీల్డ్ అసిస్టెంట్ లక్ష్మీకాంత్ రెడ్డి. టీచర్ హనుమయ్య. టీచర్ వెంకటయ్య. ఆశ వర్కర్లు. అంగన్వాడి టీచర్స్. దేవనోల్ల కృష్ణయ్య. కె. తిరుపతయ్య. పి.అ%శీ%జిలయ్య. కె .శ్రీనివాసులు. యువజన సంఘాలు తదితరులు పాల్గొన్నారు.

**అలంపూర్ మేజర్ న్యూస్:** గాంధీ జయంతి సందర్భంగా అలంపూర్ పట్టణ కేంద్రంలోని ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మహిళలు ప్రభుత్వ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో రోగులకు పండ్లు బెడ్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం మహిళలు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం గాంధీ జయంతి పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నామని వాటిలో భాగంగానే ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లు బ్లడ్లను పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు ఈ కార్యక్రమంలో హాస్పిటల్ డాక్టర్లు నర్సులు తదితరులు పాల్గొన్నారు.

**అలంపూర్ మేజర్ న్యూస్:** జోగులాంబ అమ్మవారి దేవాలయం నుండి డాక్టర్ శివార్చక విజయ్ కుమార్ సారథ్యంలో బాపు బాటలో సత్యశోధన పాదయాత్ర అలంపూర్ నుండి ప్రారంభమైంది ఈ సందర్భంగా డాక్టర్ సువార్చక విజయ్ కుమార్ మాట్లాడుతూ ఈ పాదయాత్ర పిల్లల భవిష్యత్తు కోసం యువత కోసం ఈ పాదయాత్ర చేపడుతున్నామని విజయ్ కుమార్ అన్నారు ఈ పాదయాత్ర ముఖ్య ఉద్దేశాలు చేనేత వస్త్రాదరణ ప్రోత్సహించుట, మద్యం మత్తు మందు వాడకాలను నివారించుట, స్వదేశీ వైద్యము ఆయుర్వేదమును ఆదరించుట, సేంద్రీయ వ్యవసాయాన్ని అభివృద్ధి పరుచుట, యోగ పౌష్టికాహారం సంపూర్ణ ఆరోగ్యం వైపు పిల్లలను మలుచుట, నైతిక ఆధ్యాత్మిక విలువలతో కూడిన విద్యపై కృషి చేయుట, ఆకృతి పర్యావరణం జీవవైద్యాన్ని కాపాడుట, పని సంస్కృతిని పెంపొందించుట, సత్యం అయుంసా పునాదులుగా సమాసమజాస్థాపనకై అడుగులు వేటకు యువత పిల్లలు అందరు నడుము కట్టాలని విజయకుమార్ అన్నారు జోగులాంబ దేవాలయం నుండి పాదయాత్ర చేసుకుంటూ ఆర్యవైశ్య వాసవి నిత్య అన్నదాన సత్రంలో గాంధీ విగ్రహాన్ని పాదయాత్ర చేస్తున్న డాక్టర్ శివార్చక విజయ్ కుమార్ బృందం మరియు ఆర్యవైశ్య సంఘం నాయకులు విగ్రహాన్ని ఆవిష్కరించారు ఆవిష్కరణ కార్యక్రమంలో వెంకట్రామయ్య శెట్టి, రమేష్ గుప్తా, మరియు మహిళా మణులు అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేశారు అన్నదాన ఈ కార్యక్రమంలో బిసిటిపి రాష్ట్ర అధ్యక్షులు కే కృష్ణుడు, వందేమాతరం ఫౌండేషన్ అధ్యక్షులు మాధవరెడ్డి, గాంధీ గ్లోబల్ చైర్మన్ గున్న రాజేందర్ రెడ్డి, నాగేంద్ర, గీతా ఫౌండేషన్ చైర్మన్ పి బడే సాబ్ తదితరులు పాల్గొన్నారు

**నాగర్‌కర్నూల్, మేజర్‌న్యూస్:** గాంధీ జయంతి సందర్భంగా బుధవారం నాగర్ కర్నూలు జిల్లా ఎస్పీ కార్యాలయంలోనాగర్ కర్నూలు జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ గాంధీ పటానికి పూలమాల వేసి ఘననివాళులు అర్పించడం జరిగింది, ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుడు అయిన గాంధీ ఎన్నో తెలివితేటలతో భారతదేశానికి స్వాతంత్రం తేవడం జరిగిందని ఆయన యొక్క సేవలను కొనియాడారు, ఈ కార్యక్రమంలో ఎడిడిఎల్ఎస్పి సిహెచ్ రామేశ్వర్ నాగర్కర్నూల్ డిఎస్పి శ్రీనివాస్, సిఐ కనకయ్య, నాగర్ కర్నూల్ ఆర్ఐ జగన్, ఆర్ఎస్ఐ గౌస్ పాషా తో పాటు దాదాపుగా 40 మంది పోలీస్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

**నారాయణపేటటౌన్ మేజర్న్యూస్:** మహాత్మాగాంధీ జయంతిని పురస్కరించుకొని బుధవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ యోగేష్ గౌతమ్ ఇతర పోలీస్ అధికారులు, సిబ్బందితో కలిసి మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. గాంధీ జయంతి సందర్భంగా ఎస్పీమాట్లాడుతూ... అక్టోబర్ 2న మనం జరుపుకునే గాంధీ జయంతిని ఐక్యరాజ సమితి ప్రకటన తర్వాత ప్రపంచ వ్యాప్తంగా అంతర్జాతీయ ఆహింస దినంగా జరుపుకుంటారు. దేశంలో అన్ని కులాలు అన్ని మతాల వారు కలిసి మెలిసి ఉండాలని సంకల్పించిన గొప్ప మానవతావాది గాంధీజీ. అలాంటి గొప్ప నాయకుని ఆదర్శంగా తీసుకుని మనము ప్రజలకు సేవ చేయాలని, కష్టపడే తత్వం అలవర్చుకోవాలని తెలిపారు. పోలీసులు ప్రజలకు మంచి సేవలు అందించాలని, దైనందిన జీవితంలో ప్రతిరోజు కొంత సమయం వ్యాయామం తప్పకుండా చేయాలని అప్పుడే శారీరకంగా మానసికంగా ఆరోగ్యంగా ఉండి విధులు నిర్వర్తించడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. జిల్లాలోని అన్ని పోలీసు స్టేషన్లలో జాతిపిత మహాత్మ గాంధీ చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎండి రియాజ్, ఆర్ ఐ నరసింహా, ఎస్ఐ లు శివ శంకర్, సునిత, పోలీసు సిబ్బంది తది తరులు పాల్గొన్నారు.





**నాగర్కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్న్యూస్:** గాంధీ జయంతిని పురస్కరించుకుని ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘ%శీ% సర్వేపల్లి రాధా క్రిష్ణ భవన్ లో బాపూజీ మహాత్మా గాంధీ జయంతి మరియు భారత మాజీ ప్రధాని నిస్వార్థ ప్రజా నాయకులు స్వర్గీయ లాల్ బహదూర్ శాస్త్రి జన్మదినం సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాలవేసి ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్,,మండల బాధ్యులు యుగంధర్ రెడ్డి, జిల్లా కోశాధికారి వెంకటశెట్టి పాండురంగయ్య, ,నర్సయ్య, పాండు, ప్రభాకర్, బాలస్వామి తదితరులతోపాటు గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని నిర్వహించారు. వక్తలు ప్రాంగిస్తూ ఒక కవి అన్నట్లుగా ' చేతి కర్ర తోడ సింహాలను అదిలించే,ఉప్పు తోడ రిపులను ఊదివేసే, అర్థనగ్న తపసి ఆ మహాత్ముడు' ధర్మమేఆ యుధం ధర్మమే ఆశయం గా పనిచేసిన గాంధీ మార్గం అనేది నాలుగు అక్షరాల పదం కాదు అక్షరాల అగ్నిపదం, నమ్మిన సిద్ధాంతాల పట్ల నిబద్ధత ఆయనను మహాత్ముని చేశాయని కొనియాడారు, ఈ రోజున గాంధీజీ సందేశాన్ని అందరికీ చేరవేయడంతో పాటుశాంతి,సహనం పెంపొందించు కోవాలన్న భావనను వ్యాపింప చేయాలని ఐక్యరాజ్య సమితి తీర్మానించింది, హింస ను విడనాడని వారి పైన అహింసాత్మకంగా విజయం సాధించవచ్చని మహాత్ముడు నిరూపించినాడని పేర్కొన్నారు. అదేవిధంగా సంవత్సరాల తేడా ఉన్న ఇదే రోజు జన్మించిన మాజీ ప్రధాని లాల్ బహుదూర్ శాస్త్రి జీవితం, ఆదర్శవంతమైన జీవితం అని అందరికీ ఆచరణీయము అని తెలియజేసినారు, విశ్రాంత ఉద్యోగులకు ఏర్పాటు చేసిన ఇండోర్ గేమ్స్ లో విజయం సాధించిన వారికి క్లాస్మేట్ క్లబ్ తరఫున శ్రీనివాసులు రాఘవేందర్ తదితరులు బహుమతులు వితరణ చేయడం జరిగినది.

**అచ్చంపేట మేజర్ న్యూస్ :** అచ్చంపేట పట్టణంలో బుధవారం గాంధీ జయంతి సందర్భంగా పట్టణంలోని పాత బజార్లో గల మహాత్మా గాంధీ విగ్రహానికి బిఆర్ఎస్ పార్టీ నేతలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాజీ మున్సిపల్ చైర్మన్ నరసింహ గౌడ్ మాట్లాడుతూ అహింస శాంతి మార్గాన్ని ఎన్నుకొని దేశానికి స్వాతంత్రాన్ని తెచ్చిన మహనీయుడు మహాత్మా గాంధీ అని ఆయన పోరాటం చిరస్మరణీయమని అన్నారు ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కుతుబుద్దీన్, నాయకులు అమీనుద్దీన్, శంకర్ మాదిగ, గంటల సురేష్, నరేష్, రాకేష్, జానీ, అంజి,తదితరులు ఉన్నారు.

**ఊర్కొండ, మేజర్ న్యూస్:** మండల కేంద్రంతో పాటు పరిధిలో ఊర్కొండ పేట, రాం రెడ్డి పల్లి తదితర గ్రామాల్లో జాతిపిత మహాత్మాగాంధీ జయంతి వేడుకలను బుధవారం నిర్వహించారు. ఆయన విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మ్యాకల శ్రీనివాసులు మాజీ ఎంపిటిసి గోపాల్ గుప్తా, మాజీ మండల కో ఆప్షన్ కలీం పాష పంచాయతీ కార్యదర్శి ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.


















**మహబూబ్నగర్ పియు మేజర్న్యూస్ :** కాలేజీ ఆఫ్ ఫార్మసీలో గాంధీ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డానూర్జహాన్ మాట్లాడుతూ, సత్యం,అహింస ఆయుధాలుగా భారత దేశపు స్వేచ్ఛా స్వాతంత్ర్య సమరాన్ని ముందుండి నడిపిన జాతిపిత మహాత్మ గాంధీ గారని,మహనీయుని చిత్ర పటానికి పూలమాలలు వేసి, స్వరాజ్యం సాధించిన బాపూజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం సాకారం చేయడమే మన కర్తవ్యం కావాలని,సమాజ హితమే అభిమతంగా తన జీవితాన్నే త్యాగం చేసిన మహాత్ముడు అన్నారు. కార్యక్రమం లో కాలేజీ ఆఫ్ ఎడ్యుకేషన్ ప్రిన్సిపాల్ డా బషీర్ అహ్మద్, అధ్యాపకులు డా అర్జున్ కుమార్, డా కరుణాకర్ రెడ్డి, నాన్ టీచింగ్ అధ్యక్షులు రామ్మోహన్, సూర్య, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

**కోయిలకొండ మేజర్:** గ్రామంలో ఉన్న ప్రజలందరూ ఐక్యంగా ఉండి చంద్రస్ పల్లి గ్రామాన్ని అభివృద్ధి చేసుకుందామని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శేఖర్ రెడ్డి తెలిపారు. అక్టోబర్ 2 మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా చంద్రస్ పల్లి గ్రామపంచాయతీలోని మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వే సీ నివాళులు అర్పించారు. అనంతరం గ్రామ సభలో గ్రామంలో ఉన్న పలు అభివృద్ధి సమస్యల గురించి చర్చించుకోవడం జరిగింది. గ్రామంలో ఉన్న పరిసరాలను ఎప్పటికప్పుడు శుభ్రంగా ప్రజలు ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో, ప్రత్యేక అధికారి పరుశు రాం రెడ్డి, గ్రామపంచాయతీ సెక్రటరీశివ కుమార్ ,శ్రీను ,భీమయ్యగౌడ్ ,ప్రభు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

**వీపనగండ్ల. మేజర్న్యూస్:** గాంధీ జయంతి వేడుకలను బుధవారం ప్రభుత్వ కార్యాలయాలు. గ్రామ పంచాయతీలలో ఘనంగా నిర్వహించడం జరిగింది. గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అహింస సత్యాగ్రహ సిద్దాంతలతో స్వాతంత్రం కోసం గాంధీ చేసిన కృషిని పలువురు కొనియాడారు. కార్యక్రమంలో మండల. గ్రామస్తాయి అధికారులు. సిబ్బంది పాల్గొన్నారు

**మదనాపురం మేజర్ న్యూస్:** మదనాపురం మండల కేంద్రంలో ని కొన్నూరు గ్రామంలో గాంధీ జయంతి వేడుకలను బుధవారం . గ్రామ పంచాయతీలో సెక్రెటరీ రవికుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అహింస సత్యాగ్రహ సిద్దాంతలతో స్వాతంత్రం కోసం గాంధీ చేసిన కృషిని పలువురు కొనియాడారు. తదనంతరం గ్రామసభ నిర్వహించి మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా ఉపాధి పనుల ప్రణాళిక గురించి పరిష్కరించడం జరిగింది. పలు సమస్యల పైన చర్చించడం జరిగింది. కార్యక్రమం లో స్పెషల్ ఆఫీసర్ శివానందం, టెక్నికల్ అసిస్టెంట్ అంజి, గ్రామ పెద్దలు గ్రామస్తాయి అధికారులు. సిబ్బంది పాల్గొన్నారు

**మదనపురం మేజర్ న్యూస్ :** మదనపురం మండల కేంద్రంలోని అజ్జకోల్ గ్రామంలో మహాత్మా గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి పంచాయతీ కార్యదర్శి టి ఏ. భరత్ కుమార్, మదనాపురం మండల బిజెపి, అధ్యక్షులు రామకృష్ణారెడ్డి అంగన్వాడి టీచర్లు,ఏఎన్ఎం తోపాటు ఆశ వర్కర్లు, గ్రామపంచాయతీ వర్కర్లు మండల సిపిఎం కార్యదర్శి వెంకట్రాములు, కురువచంద్రమ్మ, పెద్ద వెంకటరెడ్డి ,వడ్డే రాజు చంద్రన్న గౌడ్, దేవేందర్ ఏ రాజు, సుతారం చెన్నయ్య శివ,కురువ విష్ణు ,కృష్ణయ్య, బీసన్న, కావలి,శ్రీనివాసులు , తెలుగు రాములు, బుచ్చన్న,బాలస్వామి, తదితర గ్రామ ప్రజలు పాల్గొన్నారు

**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండలంలో గాంధీ జయంతి వేడుకలను బుధవారం నాడు ఘనంగా జరుపుకున్నారు సందర్భంగా మండల కేంద్రంలోని బస్టాండ్ దగ్గర ఉన్న గాంధీ విగ్రహానికి నాయకులు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు ఆయన దేశానికి చేసిన సేవ లను కొనియాడారు

**మహబూబ్నగర్ మేజర్న్యూస్ :** నివాళులు అర్పించిన గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, టీజేఏసీ జిల్లా మాజీ చైర్మన్ రాజేందర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు వెంకటరెడ్డి గాంధీజీ 155వ జయంతి సందర్భంగా పీఆర్టీయూ తెలంగాణ మహబూబ్ నగర్ జిల్లా శాఖ పక్షాన బుధవారం టిపిఆర్ టి యూ వ్యవస్థాపక అధ్యక్షులు గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్,మహాత్ముడికి నివాళి అర్పించారు. మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ, మహాత్మాగాంధీ భారత స్వాతంత్ర్యోద్యమానికి నాయకత్వం వహించి సత్యము, అహింసలనే ఆయుధాలతో దేశానికి స్వరాజ్యం సంపాదించిన అగ్రగణ్యులు సహాయ నిరాకరణ, సత్యాగ్రహము లాంటి విధానాలతో తెల్లవారిని గడగడలాడించిన ధీశాలి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ చైర్మన్ యుగంధర్ రెడ్డి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు రామచందర్ రాథోడ్, జిల్లా అధ్యక్షుడు శ్యామ్ బాబు, వర్కింగ్ ప్రెసిడెంట్ నాగిరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి ఆనంద్ రెడ్డి, జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు విజయభాస్కర్ రెడ్డి, మహబూబ్నగర్ మండల ప్రధాన కార్యదర్శి మనోహర్, హన్వాడ మండల అధ్యక్షుడు వెంకటేశ్వర్ రెడ్డి, కార్య వర్గ సభ్యులు మోనయ్య, ప్రకాష్, మహమ్మదాబాద్ మండల ఉపాధ్యక్షులు విశాల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీ వర్కర్లకు జీవో నెంబర్ 60 ప్రకారం ప్రతి నెల జీతాలు ఇవ్వాలి



**ధరూర్ మేజర్ న్యూస్** మండలకేంద్రంలో ఐఎఫ్టియు (అనుబంధం) ఆధ్వర్యంలో వర్కర్లు ఏర్పాటు చేసే సమావేశానికి ముఖ్యఅతిథిగా జమ్మిచేడు కార్తీక్ హాజరై మాట్లాడుతూ గ్రామపంచాయతీ వర్కర్లకు జీవో నంబర్ 60 ప్రకారం ప్రతినెల జీతాలు ఇవ్వాలి. కార్యక్రమంలో ఐఎఫ్టియు గ్రామపంచాయతీ వర్కర్ జిల్లా ఉపాధ్యక్షుడు చంద్రరాములు రంగన్న నాగన్న సవరణ హనుమంతు శంకరన్న ప్రకాశం బిసన్న తదితరులు పాల్గొన్నారు.

# కాళికాదేవి ఆలయంలో నవరాత్రి పూజలు



**అమరచింత, మేజర్ న్యూస్:** అమరచింత మున్సిపాలిటీ లోని శ్రీకృష్ణ నగర్ లో వెలసిన కాళికాదేవి ఆలయంలో బుధవారం నవరాత్రుల ఉత్సవాలను పురస్కరించుకొని భక్తులు ప్రత్యేక పూజలను నిర్వహించారు. కాళికాదేవి ఆలయ కమిటీ నిర్వాహకులు ప్రత్యేకంగా కృష్ణా నది నుంచి జలాన్ని తెచ్చి అమరచింత పట్టణంలో ప్రధాన రహదారి వెంబడి భజనలు చేస్తూ కృష్ణా జలాన్ని ఊరేగింపు చేశారు. అనంతరం ఆలయంలో కాళికాదేవి కి జలాభిషేకం, పుష్పాభిషేకం, మంగళ హారతులతో పూజలను నిర్వహించారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు నాగేశ్వర్ రెడ్డి, మేర్వ రాజు, తాటికొండ రమేష్, బుచ్చన్న, కమ్మరి రవి, ఈశ్వరయ్య, బ్రహ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

# శివ చౌడేశ్వరి ఆలయంలో అమావాస్య పూజలు



**అమరచింత, మేజర్ న్యూస్:** అమరచింత మున్సిపాలిటీ మహంకాళి వీధిలో వెలసిన శివ చౌడేశ్వరి ఆలయంలో అమావాస్య సందర్భంగా బుధవారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఆలయంలో అర్చకులు గురు స్వామి మాకం నరసింహులు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఆలయ కమిటీ నిర్వాహకులు ప్రతి అమావాస్య రోజు భక్తులకు ప్రత్యేక అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహంకాల విష్ణు, మహంకాళి సత్యనారాయణ, ఎల్లప్ప, శ్రీనివాసులు, వెంకటేష్ పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం



**మక్తల్ మేజర్ న్యూస్** లయన్స్ క్లబ్ మక్తల్ బీమా ఆధ్వర్యంలో అమావాస్య పురస్కరించుకొని స్థానిక పడమటి ఆంజనేయస్వామి ఆలయ ఆవరణలో ప్రోగ్రాం చైర్మన్ అనుగొండ శ్రీనివాసులు సహకారంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు అధ్యక్షుడు డి విచారి తెలిపారు. సుమారు మూడు వందల మందికి పైగా అన్న ప్రసాద వితరణ చేపట్టామని అన్నారు. అన్నిదానాల్లోకెల్లా అన్నదానం గొప్పదని అన్నారు. అంతకుముందు వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయ ఆవరణలో గాంధీ జయంతి పురస్కరించుకొని మహాత్ముడి విగ్రహానికి ఘనంగా పూలమాలతో నివాళులర్పించారు. స్వాతంత్రోద్యమంలో గాంధీజీ చేసిన సేవలను స్మరించుకున్నారు. ప్రపంచానికి ఆయన చూపించిన శాంతి బాటలోనే ప్రతి ఒక్కరు నడవాలని పిలుపునిచ్చారు. అనంతరం లయన్స్ సేవా భవన్లో మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సెక్రటరీ శ్రవణ్ కుమార్ రెడ్డి కోశాధికారి అంజన్ ప్రసాద్, సీనియర్ సభ్యులు బి కొండయ్య, కోళ్ల వెంకటేష్, చందాపురం చంద్రశేఖర్, నాగరాజు, కొండా విజయ్ కుమార్, అంబాదాస్ రావు,మామిళ్ల పృథ్వీరాజ్, శరణప్ప, కట్ట వెంకటేష్ , రవికుమార్ గౌడ్, బిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గాంధీ జయంతి

**రాజాపూర్, మేజర్ న్యూస్** మహాత్మా గాంధీ 155వ జయంతి సందర్భంగా రాజాపూర్ మండల కేంద్రంతోపాటు మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో బుధవారం గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. గాంధీజీ సేవలను స్మరించుకుంటూ, ఆయన చూపించిన సత్యం, అహింస మార్గాలపై పలువురు మాట్లాడారు. మహాత్మా గాంధీ. అనుసరణీయమైన జీవిత విలువలు ప్రతి ఒక్కరికి మార్గదర్శకాలు కావాలని, ఆయన ఆశయాలను మనం కొనసాగించాలని అన్నారు. గాంధీజీకి నివాళులు అర్పించిన వారిలో పలు పార్టీల నాయకులు, కార్యకర్తలు, యువజన సంఘాల సభ్యులు, మండల ప్రజలు ఉన్నారు.

















**కోయిలకొండ మేజర్ న్యూస్:** మండలంలో ఉన్న పలు గ్రామాలలో మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలా లు వేసి నివాళులర్పించారు. అదేవిధంగా మండల కేంద్రమైన కోయిలకొండలో మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు అశోక్ కుమార్ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ జయంతి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో, ఆర్యవైశ్య సంఘం నాయకులు మంది పల్లి సతీష్, మాజీ సర్పంచ్ కృష్ణయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రవి, జగన్ గౌడ్, యాదవ్ కుమార్ ,నాగరాజు, రామస్వామి విక్రమ్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు

**ధన్వాడ మేజర్ న్యూస్:** జాతిపిత మహాత్మా గాంధి జయంతి సందర్భంగా ధన్వాడ గ్రామం సంత బజార్ గాంధీ చౌరస్తాలో ఉదయం 10.00 గంటలకు ఆవరణలో వారి చిత్ర పటానికి పూల మాలతో ఘన నివాళులు అర్పించి కార్యక్రమము జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో గాజుల శివకుమార్ , చీరాల సుధాకర్ రెడ్డి, జుట్ల ఆనంద్ గౌడ్, నీరటి రామచంద్రయ్య, సంధ లక్ష్మయ్య,ఖాదర్, హుస్సేనయ్య,బాలకృష్ణప్ప, కెంచె నరేందర్, రెహమాన్ ఖాన్, ఒగ్గు వెంకట రాములు, రాము గౌడ్, యూసుఫ్ ఖాన్, షాకీర్ హుస్సేన్, కెంచె నరసింహ, వోల్కే ఆనంద్, సంద బాలరాజ్, మరియు ముఖ్య కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

**చిన్నచింతకుంట మేజర్న్యూస్:** మండలంలోని ఆయా గ్రామాలలో బుధవారం గాంధీజీ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ కార్యాలయం నందు శాంతి అహింసా మార్గంలో పోరాడి దేశ ప్రజలకు స్వాతంత్ర్యాన్ని అందించిన జాతిపిత మహాత్మా గాంధీ 155 వ జయంతి సందర్భంగా ఆ మహనీయుడి విగ్రహానికి మండల ప్రత్యేక అధికారి శ్రీనివాస్ పూలమాలవేసి వారికి ఇవే మా ఘనంగా నివాళులు అర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాంధీజీ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు అనంతరం గ్రామ పంచాయతీ కార్యాలయం నందు గ్రామ సభ సమావేశం ఏర్పాటు చేసి గ్రామంలో పలు సమస్యల గురించి చర్చించడం జరిగింది. గ్రామంలో ఉపాధి హామి పథకం వివిధ పనుల గురించి చర్చించడం జరిగింది స్వచ్ఛత హీసేవ కార్యక్రమంలో భాగంగా పారిశుధ్య కార్మికులు పనిచేసినందుకు గాను గ్రామ పంచాయతీ నుండి వారికి మండల ప్రత్యేక అధికారి శ్రీనివాస్ గ్రామ పంచాయతీ కార్యదర్శి సంతోష్ సన్మానం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు దశరథ్ వెంకటేష్ కే రమేష్ గోవర్ధన్ శేఖర్ ప్రతాప్ శ్రీనివాస్ గౌడ్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

**అమరచింత, మేజర్ న్యూస్:** మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని బుధవారం అమరచింత మండల పరిధిలోని అన్ని గ్రామాలలో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలో వేడుకలను జరుపుకున్నారు. అమరచింత మున్సిపాలిటీ లోని మహాత్మా గాంధీ విగ్రహం దగ్గర కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జయంతి వేడుకలను జరుపుకున్నారు. మహాత్మా గాంధీ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కేజీ. మహేందర్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు ఎస్ఎం. అరుణ్ కుమార్ లు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో అమరచింత మున్సిపాలిటీ 9వ వార్డు కౌన్సిలర్ రాజశేఖరరెడ్డి, నాయకులు ప్రకాశం, హనుమంతు నాయక్, రాకేష్ గౌడ్, ప్రభుదాస్, బండల బాబు తదితరులు పాల్గొన్నారు. ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అమరచింత మున్సిపాలిటీ లోని మహాత్మా గాంధీ జయంతిని ఆర్యవైశ్య సంఘం



ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. పట్టణంలోని మహాత్మా గాంధీ విగ్రహానికి ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు మోది మనోహర్రాజు, పట్టణ అధ్యక్షుడు రాజశేఖర్ శెట్టి, బీ ఆర్ఎస్ నాయకులు నాగభూషణం గౌడ్ లు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అలాగే మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మహాత్మా గాంధీ చిత్రపటానికి ఎంపీ ఓ నరసింహయ్య పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో దేవేందర్, గౌస్, శ్యామ్, తదితరులు పాల్గొన్నారు.

**ధరూర్ మేజర్ న్యూస్** మండల పరిధిలోని ఓబులోని పల్లి గ్రామంలో గ్రామ కార్యదర్శి వసంత్ ఆధ్వర్యంలో 155 వ గాంధీజీ జయంతి నిర్వహించడం జరిగింది. మహాత్మా గాంధీ పటానికి పూలమాల వేసి శుభాకాంక్షలు చెప్పారు వసంత్ మాట్లాడుతూ జాతిపిత మహాత్మా గాంధీని నేటి యువత నేటి యువతరం స్ఫూర్తి తీసుకోవాలని వారు అన్నారు వారి ఆశయాలు కొనసాగిద్దామని ప్రతి ఒక్కరూ వారిని స్ఫూర్తిగా తీసుకోవాలని చెప్పడం జరిగింది. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యూత్ అసెంబ్లీ అభ్యర్థి సురేష్, మహేష్, నర్సింహులు, కుంటెన్న, బువ్వన్న, ఆశ వర్కర్, తిమ్మప్ప,యువకులు తదితరులు పాల్గొన్నారు.

**మరికల్ మేజర్ న్యూస్:** మరికల్ మండలం కన్మనూర్ గ్రామంలో బుధవారం గాంధీ జయంతి సందర్భంగా గ్రామసభ నిర్వహించారు. స్వచ్ఛత ఈ సేవా కార్యక్రమంలో బాగంగా గ్రామ పంచాయతీ సిబ్బందిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ కొండన్న, గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి, పంచాయతీ కార్యదర్శి రమేష్, ఫీల్డ్ అసిస్టెంట్, అంగన్వాడి టీచర్లు, ఆశా వర్కర్లు, గ్రామ ప్రజలు, గ్రామ యువకులు, మహిళా సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

**ఎర్రవల్లి మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా పదవ బెటాలియన్ బీచుపల్లి లో జాతిపిత మహాత్మా గాంధీ మరియు లాల్ బహదూర్ శాస్త్రి జయంతిని ఘనంగా నిర్వహించారు. అడిషనల్ కమాండెంట్ కే సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో బెటాలియన్ మెన్ అండ్ ఆఫీసర్స్ భారతదేశ స్వతంత్ర సమరయోధులైన వీరి చిత్రపటానికి పూలమాలలతో నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆర్ ఐ లు రాజారావు , ఆర్పి సింగ్ గోపాల్ వెంకటేశ్వర్లు రాజేష్ ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## ఎస్సీ విద్యార్థులకు పోస్ట్ - మెట్రిక్ స్కాలర్షిప్ దరఖాస్తుల ఆహ్వానం

**నారాయణపేటటౌన్ మేజర్‌న్యూస్:** జిల్లాలో వివిధ కాళాశాలలలో విద్యనభ్యషిస్తున్న విద్యార్థులు పోస్ట్–మెట్రిక్ ఉపకార వేతనముల ధరఖాస్తులను ఆన్- లైన్‌లో పొందుపర్చే సమయంలో చాలా జాగ్రత్తలు పాటించాలని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి ఉమాపతి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ మార్గదర్శ కాలకు అనుగుణంగా ఈ పాస్ వెబ్ సైట్ లో మార్పులు చేశారని ధరఖాస్తు దారుల పేరు ఎస్సీస్సి మెమోలో మరియు ఆధార్ కార్డులో ఒకేవిధంగా ఉండాలని అలాగే ధరఖాస్తుకు అవసరమైన అన్ని దృవ పత్రాలతో పాటుగా విద్యార్థి కుటుంబ ఆదాయం రెండు లక్షల యాభై వేలకు మించకుండా ఉండాలని , ఈ- 12 అంకెల తాత్కాలిక ఈ పాస్ ఐడి ఇవ్వబ డుతుందని, ప్రభుత్వ, ప్రయివేట్, ఎయిడెడ్ కళాశాలల ప్రధానాచార్యులకు దరఖాస్తులు ప్రింట్ తీసుకుని సమర్పించుకోవాలని ఆయన తెలిపారు.

## మహాత్ముడి మార్గం అందరికీ ఆదర్శప్రాయం

### - ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, ట్రైని కలెక్టర్ గరీమా నూరుల్లా



**మక్తల్ మేజర్ న్యూస్** ప్రపంచానికి శాంతి మార్గం చూపించిన గొప్ప నేత, అహింస మార్గంతోనే భారతదేశానికి స్వాతంత్రం తీసుకు వచ్చిన మహాత్ముడు గాంధీజీ అని మఖ్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, ట్రైన్ కలెక్టర్ గరీమ నూరుల్లా అన్నారు. పట్టణంలోని వాసవి ఆలయం వద్ద గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. గాంధీజీ చరిత్రను ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని, అప్పటి భారత దేశ ఆర్థిక స్థితిని చూసి తాను పూర్తిగా వస్త్రాలు ధరించనని శపథం చేసిన గొప్ప నేత ఎమ్మెల్యే అన్నారు. గాంధీజీ పాద దూళికి సైతం ఎవరూ సరిపోరని... గాంధీ జయంతిని సైతం పంద్రాగస్టు, జనవరి 26 తరహాలో వైభవంగా నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బాలకృష్ణారెడ్డి, లక్ష్మారెడ్డి, కట్ట సురేష్ గుప్తా, కొళ్ల వెంకటేష్, గణేష్ కుమార్, బోయ రవికుమార్, కట్ట వెంకటేష్, మందుల నరేందర్, కావలి తాయప్ప,కావలి రాజేందర్, ఫయాజ్, పారేవుల విష్ణు, టి.నాగరాజు, కల్లూరి గోవర్ధన్, ముస్లాయిపల్లి రాజు, ఇతర కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తొలి రోజు 56 మంది అభ్యర్థుల సర్టిఫికేట్లు వెరిఫికేషన్ పూర్తి - డిఇఓ గోవిందరాజులు

**నాగర్కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** నాగర్ కర్నూల్ జిల్లాలో నోటిఫై చేసిన 141 (ఎస్ జి టి) సెకండరీ గ్రేడ్ టీచర్ పోస్టులకు గాను తెలంగాణ డీఎస్సీ లో 1:3 ప్రకారం అర్హత పొందిన అభ్యర్థులు సర్టిఫికెట్స్ వెరిఫికేషన్‌కు తొలి రోజు 56 మందిఅభ్యర్థుల సర్టిఫికేషన్ వెరిఫికేషన్ బుధవారం సాయంత్రానికి పూర్తి అయిందని డీఈఓ గోవిందరాజులు తెలిపారు. ఎస్జిటి తెలుగు మీడియంలో 125 పోస్టులకు గాను 1:3 లో 354 మంది, ఎస్జిటి ఉర్దూ మీడియంలో 16 పోస్టులకు గాను 19 మంది అభ్యర్థులను 1:3 నిష్పత్తి ప్రకారం పిలువగా బుధవారం తొలి రోజు ఎస్ జి టి తెలుగు మీడియంలో 50 మంది అభ్యర్థులు, ఎస్జిటి ఉర్దూ మీడియం లో 6 మంది అభ్యర్థులు తమ తమ సర్టిఫికెట్లను వెరిఫికేషన్ చేయించుకున్నారని ఆయన తెలిపారు. నాగర్ కర్నూల్ పట్టణంలోని లిటిల్ ఫ్లవర్ ఉన్నత పాఠశాలలో ఈనెల 5వ తేదీ వరకు సర్టిఫికెట్స్ వెరిఫికేషన్ జరగనుందని, ఉత్తీర్ణులైన అభ్యర్థుల్లో 1:3 నిష్పత్తిలో వెరిఫికేషన్ కు మెరిట్ ఆధారంగా ఇప్పటికే అభ్యర్థుల మొబైల్ ఫోన్స్ కు సమాచారం అందించారని, వెరిఫికేషన్ కేంద్రంలో ఉదయం 10 గంటల నుం డి సాయంత్రం 5 గంటల వరకు, అభ్యర్థులు ఒరిజినల్ సర్టిఫికెట్లతో పాటు, రెండు సెట్ల జిరాక్స్ కాపీలతో హాజరు కావాలని, రేపటినుండి స్కూల్ అసిస్టెం ట్ పోస్టులకు ఎంపికై 1:3 నిష్పత్తి ప్రకారం అభ్యర్థుల ఫోన్లకు ఎస్ఎంఎస్ ద్వారా అందిన సమాచారంతో సర్టిఫికెట్ వెరిఫికేషన్కు హాజరు కావాలని బుధవారం సాయంత్రం డిఇఓ గోవిందరాజులు ఒక ప్రకటనలో తెలిపారు.

## గౌడ కులస్తుల అభివృద్ధి కోసం కృషి చేస్తా : ఎమ్మెల్యే

**పాలమూరు మేజర్ న్యూస్ :** గౌడ కులస్తుల అభివృద్ధి కోసం కృషి చేస్తానని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి హామీ ఇచ్చారు. బుధవారం జిల్లా గౌడ సంఘం ఆధ్వర్యంలో మహబూబ్ నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వారు ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పలు సమస్యలపైన వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కరించేందుకు ప్రయత్నం చేస్తునని , గౌడ కమ్యునిటీ హాల్ పునరుద్ధరణ కు సహకరిస్తానని, అలాగే నిరుపయోగంగా ఉన్న గౌడ హాస్టల్ భవనాన్ని వినియోగంలోకి తెచ్చేందుకు అందరూ కలిసి రావాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, వైస్ చైర్మన్ షబ్బీర్ అహ్మద్, సత్తూర్ వెంకట స్వామి గౌడ్, వెంకటేష్ గౌడ్, సాయన్న గౌడ్, రవీందర్ గౌడ్ , లక్ష్మణ్ గౌడ్, రమేష్ గౌడ్, సత్యనారాయణ గౌడ్, వెంకటేష్ గౌడ్, నారాయణ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, కృష్ణకుమార్ గౌడ్, బాలరాజు గౌడ్ మరియు కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## అహింస మహాత్ముడి ఆయుధం : ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి





**పాలమూరు మేజర్ న్యూస్ :** అహింస ఆయుధంగా, సత్యం, ధర్మం, సైన్యంగా స్వాతంత్ర పోరాటానికి దిక్సూచి మహాత్ముడు అని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మహాత్మా గాంధీ 155 వ జయంతి సందర్భంగా ఈ రోజు మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని అశోక్ టాకీస్ చౌరస్తా వద్ద మహాత్మా గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించారు. మహాత్ముడి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు అనంతరం ఆయన మాట్లాడుతూ, వారి జీవనమే జాతికి సందేశం అని, స్వాతంత్ర్యం తెచ్చుకోవడం అంటే ఎవరి పరిపాలన వారు చేసుకోవడమని, ప్రతి ఒక్కరూ విద్య, వైద్యం మరియు మెరుగైన జీవనాన్ని పొందినప్పుడే నిజమైన స్వాతంత్ర్యం సిద్ధించినట్లు అని ఆనాడే మహాత్ముడు సూచించారని, అందుకే ఈ ప్రజా ప్రభుత్వం వారి అడుగుజాడల్లో నడుస్తూ ప్రతి పేదవాడి పెదాలపైన చిరునవ్వు చూడాలనే సంకల్పంతో వారి మార్గంలో పయనిస్తూ వారి ఆశయాలను ఆదర్శాలను కొనసాగిస్తుందని స్పష్టం చేశారు . ప్రతి ఒక్కరూ మహాత్ముడు చూపిన బాటలో నడవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్ , వైస్ చైర్మన్ షబ్బీర్ అలీ, గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కెరి అనిత, వైస్ చైర్మన్ పెద్ద విజయ్ కుమార్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లక్ష్మణ్ యాదవ్, యూత్ కాంగ్రెస్ ప్రదాన కార్యదర్శి సంజీవ్ రెడ్డి, సల్మాన్, హకీం, అవేజ్ పురపాలక సంఘం కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి : ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సూచించారు. బుధవారం పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఆస్పత్రి సూపరిండెంట్ డాక్టర్ శివరాం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్వచ్ఛత హాయి సేవా కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై ఆస్పత్రి ఆవరణలో శుభ్రం చేశారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే ఆరోగ్యంగా ఉంటారని ప్రతి ఒక్కరు తమ తమ ఇంటి వద్ద ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు, ఈ కార్యక్రమంలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ మెంబర్ ఠాకూర్ బాలాజీ సింగ్, మున్సిపల్ చైర్మన్ సత్యం, నాయకులు ఆనంద్ కుమార్, ఎజాస్, హనుమ నాయక్, రామ్ రెడ్డి, సురేందర్ రెడ్డి, మబ్బు రామరాజు, మక్బూల్, బాలు నాయక్, శ్రీనివాస్ రెడ్డి, రేష్మ బేగం, బొమ్మ ఆజనేయులు ,రమకాంత్ రెడ్డి, వెంకటేష్, సురేష్, ఆస్పత్రి వైద్యులు యశోద భాయ్, ఆస్పత్రి సిబ్బంది తదితరులు ఉన్నారు.

## సభ్యత్వ నమోదు పై దృష్టి పెట్టాలి:ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్న ఈశ్వరప్ప



**గండీడ్ మేజర్ న్యూస్:** భారతీయ జనతా పార్టీ నాయకులు,కార్యకర్తలు సభ్యత్వ నమోదుపై దృష్టి పెట్టి అనుకున్న లక్ష్యం కంటే రెట్టింపుగా సభ్యత్వ నమోదు చేయించాలని ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్న ఈశ్వరప్ప అన్నారు.బుధవారం గండీడ్ మండలంలోని వెన్నచేడ్, లింగాయపల్లి,సాలార్ నగర్, రుసుంపల్లి గ్రామాలలో సభ్యత్వ నమోదు ప్రక్రియను పరిశీలించి మరింత వేగవంతంగా పనిచేసి ఆయా గ్రామాలలో సభ్యత్వ నమోదును చేపట్టాలని కార్యకర్తలకు సూచించారు.స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని గెలుపే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాల గురించి ప్రజలకు అర్థమయ్యే విధంగా వివరిస్తూ గ్రామాలలో బిజెపి బలాన్ని పెంచుకోవాలని సూచించారు.గత కొన్ని రోజుల క్రితం సాలార్ నగర్ గ్రామానికి చెందిన బంటు కృష్ణయ్య ప్రమాదవశత్తు కిందపడి కాలుకు గాయమవడంతో ఆయనను పరామర్శించి అండగా ఉంటానని భరోసనిచ్చారు.ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నాయకులు భాను ప్రకాష్,సారా కుమార్,విజయ్ గండీడ్ మండల బిజెపి ఉపాధ్యక్షులు భద్రేశ్వర్,ఓబిసి మోర్చ మండల కో కన్వీనర్ సంగమేశ్వర్, బంటు కృష్ణయ్య,ఆయా గ్రామాల బూత్ అధ్యక్షులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహాలక్ష్మి పథకం లబ్ధిదారులకు ప్రొసీడింగ్ పంపిణీ చేసిన ఎమ్మెల్యే



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారంటీల అమలు కార్యక్రమంలో భాగంగా మహాలక్ష్మి పథకం మహిళలకు ఉచితంగా 500 కే గ్యాస్ సిలిండర్ పంపిణీకి సంబంధించిన ప్రొసిడింగ్ లను లబ్ధిదారులకు పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ తెలంగాణ ప్రజా పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చినటువంటి ఆరోగ్యంలో ప్రతి ఒక్కటి ప్రభుత్వం అమలు చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది ఇచ్చిన ప్రతి హామీని కూడా అమలు చేస్తున్నాం అని మహిళలకు ఆర్టీసీ బస్సులు ఉచిత ప్రయాణం, 500 కే గ్యాస్ సిలిండర్ మరియు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ మరియు రైతులకు రుణమాఫీ వంటి అనేక హామీలను కూడా అమలు చేస్తున్నామని, ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రజా పాలన కొనసాగిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

మహబూబ్‌నగర్ జిల్లా : హన్వాడ, కౌకుంట్ల, మూసాపేట, అడ్డాకుల, భూత్పూర్
గద్వాల జిల్లా : ఉండవెల్లి, కేటిదొడ్డి, గట్టు, రాజోలి, మల్దకల్, ఇటిక్యాల, వడ్డేపల్లి, మానోపాడు
నారాయణపేట జిల్లా : నారాయణపేట ప్రతినిధి, రూరల్, ఊట్కూర్, గుండుమాల్

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757